తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల | ప్రొ. జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్
గురువారం
6 ఆగస్టు 2026
పేజీలు - 20

# స్టే అలర్ట్ - స్టే అవేర్ - స్టే సైబర్ సేఫ్

- విద్యార్థులకు ఎస్పీ పిలుపు.....
- ములుగులో సైబర్ భద్రతపై 500 మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమం....
- సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం : జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్



**ములుగు, ఆగస్టు05 (జనం సాక్షి):** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షా కా తిరంగా" కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన సుమారు 600 మంది విద్యార్థులకు సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కెవైసి మోసాలు, డీప్ పేస్ ఫేక్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, సోషల్ మీడియా ఫేక్ ప్రొఫైల్ మోసాలు, పెట్టుబడి (ఇన్వెస్ట్‌మెంట్) మోసాలు, ఫేక్ లింక్స్ మోసాలు వంటి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత, బ్యాంకు, ఓటిపి, పిన్ వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ముందుగా ధృవీకరించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ ప్రొఫైల్స్, డీప్ ఫేక్ వీడియోలు, అధిక లాభాల పేరుతో వచ్చే పెట్టుబడి ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఇంస్టాగ్రామ్, ఫేసుబుక్ వంటి మాద్యమాల్లో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని మోసపోవద్దని సూచించారు. ఎవరైనా పోలీసుల పేరుతో ఫోన్ చేసి డబ్బులు లేదా వ్యక్తిగత వివరాలు అడిగితే నమ్మవద్దని, పోలీసులు ఫోన్ ద్వారా డబ్బులు అడగరని స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు కాల్ చేయాలని లేదా షషష.ఛిఎవవతీఛితీఅఎవ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకొని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఈ సమాచారాన్ని చేరవేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఎస్పి ప్రజలను ఉద్దేశిస్తూ "అప్రమత్తంగా ఉండండి -- అవగాహన పెంచుకోండి -- సైబర్ నేరాల నుండి సురక్షితంగా ఉండండి" అని విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ నలువాల రవీందర్, పస్రా సీఐ దయాకర్, ములుగు సీఐ దారం సురేష్, సీసీఎస్ సీఐ బండారి కుమార్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు, పస్రా ఎస్ఐ తాజుద్దీన్, ములుగు ఎస్ఐ వెంకటేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# హెచ్ఐవీ వ్యాప్తిని నియంత్రించేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజల్లో అవగాహన పెంపు, పరీక్షలు నిర్వహించడం, నిరంతర చికిత్స అందించడం ద్వారా హెచ్ఐవీ వ్యాప్తిని నియంత్రించవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "మొబిలైజేషన్ ఫర్ ఎయిడ్స్ సురక్ష" కరదీపికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలపై కలెక్టర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ "మొబిలైజేషన్ ఫర్ ఎయిడ్స్ సురక్ష" కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. మొదటి 95 లక్ష్యం హెచ్ఐవీ నిర్ధారణ, రెండో 95 లక్ష్యం చికిత్స, మూడో 95 లక్ష్యం వైరల్ లోడ్ నియంత్రణను సాధించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హెచ్ఐవీ నివారణ, పరీక్షలు, చికిత్స, వైరల్ లోడ్ నియంత్రణ వంటి అంశాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమర్థంగా అమలు చేసేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ అధికారి డా. సందీప్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా. వెంకటరత్నం, దిశ సభ్యులు కె. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పథకాలు లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలి

- జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రాంగోపాల్

**నిర్మల్ బ్యూరో , ఆగస్టు 05 (జనంసాక్షి) :** అర్హులైన పథకాలన్నీ లబ్ధిదారులకు చేరేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రాంగోపాల్ అన్నారు. బుధవారం బైంసాలోని ఐకెపి హాలులో ఎల్డిఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో మండలస్థాయి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం మాట్లాడుతూ, మండల పరిధిలో వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రుణాలు, వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి కింద బ్యాంకుల ద్వారా అందించే ఆర్థిక సహాయంపై సుదీర్ఘంగా చర్చించారు. అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో బ్యాంక్ రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా చేయూత నందించాలని అధికారులకు, బ్యాంకర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం నెలవారి తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు ప్రతినిధి, ఆగస్టు 05(జనంసాక్షి) :** ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు నెలవారి తనిఖీ నిర్వహించారు. బుధవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు.



అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిష్టర్ లు సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎండి సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు పోషణకూ ప్రాధాన్యం

## నీర్మాలలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనిఖీ

**దేవరుప్పుల, ఆగస్టు 5 (జనం సాక్షి):** జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, చిన్నారుల పోషణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అదే ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.. అనంతరం విద్యార్థులతో మమేకమైన కలెక్టర్ వారి పేర్లు, చదువుతున్న తరగతి, పాఠశాలకు హాజరు, ఉపాధ్యాయుల బోధన అర్థమవుతోందా, తెలుగు--ఇంగ్లీష్ చదవగలుగుతున్నారా, గణితంలో కూడికలు, తీసివేతలు చేయగలుగుతున్నారా అని ప్రశ్నిస్తూ వారి అభ్యాస సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచేలా సృజనాత్మక బోధన అందించాలని సూచించారు. తర్వాత



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ చిన్నారుల హాజరు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిస్థితులు, కేంద్రంలోని పరిశుభ్రతను తనిఖీ చేశారు. చిన్నారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అవసరమైన అన్ని సేవలు సమర్థవంతంగా అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు అమృతం



**చిట్యాల,ఆగస్టు 5(జనం సాక్షి ):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని కైలాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ కవిత ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కొడారి ఓదెలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని, పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం ద్వారా శిశువుకు తొలి టీకా లాంటి రక్షణ లభిస్తుందని తెలిపారు. ముర్రుపాలు శిశువులో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని, చిన్నారులకు తల్లిపాలు తప్ప ఇతర ద్రవపదార్థాలు ఇవ్వకూడదని సూచించారు.తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని హెచ్చరించారు. గర్భిణీలు ఆకుకూరలు, తాజా కూరగాయలు, అయోడిన్ కలిగిన ఉప్పు, పప్పుధాన్యాలు, పోషకాహారం అధికంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని ప్రతి గర్భిణీ, బాలింత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం ఓ గర్భిణీకి సంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవేందర్, పాఠశాల ఉపాధ్యాయుడు దశరథం , ఉప సర్పంచ్ చింతల లక్ష్మీ సదానందం, ఆశా వర్కర్లు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన

- ప్రస్తుత పరిస్థితుల్లో ఆరుతడి పంటలే మేలు
- వ్యవసాయ అధికారి నాగరాజు.



**లక్ష్మణ్‌చందా, ఆగస్టు 5,(జనం సాక్షి)** మండలంలోని మునిపెల్లి, మల్లాపూర్, ధర్మారం గ్రామపంచాయతీలలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. నాగరాజు రైతులకు వ్యవసాయ సంబంధిత పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది సూపర్ ఎల్ నీనో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. అలాగే యూరియా బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఆయిల్ పామ్ సాగు విధానం, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఆయిల్ పామ్ పంట ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలను రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ సూచనల మేరకు మునిపెల్లి గ్రామానికి చెందిన 10 మంది రైతులు 23 ఎకరాల్లో, మల్లాపూర్ గ్రామానికి చెందిన 3 మంది రైతులు 10.09 ఎకరాల్లో, ధర్మారం గ్రామానికి చెందిన 3 మంది రైతులు 7.10 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి జి. సుష్మిత, పంచాయతీ కార్యదర్శులు మేఘన, స్వాతి, ఆయిల్ పామ్ క్లస్టర్ అధికారి జి. విష్ణు, మునిపెల్లి సర్పంచ్ మేడిపల్లి సునీత గంగాధర్, ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి, మల్లాపూర్ సర్పంచ్ స్వప్న భీమేష్, ధర్మారం సర్పంచ్ భుర్క ముత్యం, మాజీ సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ ఉదయశ్రీతో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కుబీర్ బస్టాండ్ స్థలాన్ని ఆర్టీసీకి బదిలీ చేయాలి

## భైంసా డిపో మేనేజర్



**కుబీర్, ఆగస్టు 05, (జనంసాక్షి):** కుబీర్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెం. 336లో గల 0.29 ఎకరాల భూమిని టీజీఎస్‌ఆర్టీసీ భైంసా డిపో పేరు మీదకు బదిలీ చేయాలని డిపో మేనేజర్ హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ భీమేష్‌కు వినతిపత్రంతో పాటు గత పంచాయతీ తీర్మానం కాపీని అందజేశారు. గత 08.12.2010 నాటి గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా ఈ స్థలాన్ని ఆర్టీసీకి కేటాయించారని, ప్రస్తుతం ఇక్కడ భైంసా డిపో బస్ స్టేషన్ నడుస్తోందని ఆయన గుర్తుచేశారు. అయితే, ఇప్పటివరకు ఈ భూమి యాజమాన్య హక్కులు ఆర్టీసీకి బదిలీ కాలేదని, తగిన చర్యలు తీసుకుని రికార్డులను మార్చాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ హరిప్రసాద్ ఎంపీఓను కోరారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలే బలం: ఆత్రం సుగుణక్క.



**రెబ్బెన,ఆగస్టు05(జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పిలుపునిచ్చారు. రెబ్బెన మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కేసరి కిషన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలు అవమానాలు, ఇబ్బందులు, అక్రమ కేసులు ఎదుర్కొన్నప్పటికీ పార్టీ జెండాను నిలబెట్టారని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. త్వరలో మండల, గ్రామ స్థాయిలో పార్టీ సంస్థాగత పదవులను భర్తీ చేస్తామని, నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పిస్తామని చెప్పారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో పార్టీని మరింత పటిష్టం చేయాలని సూచించారు.

# లక్షెట్టిపేట  పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## మంచిర్యాల డిసిపి భాస్కర్



**లక్షెట్టిపేట  ఆగస్టు 5, 2026:: జనంసాక్షి** లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ మంచిర్యాల డిసిపి ఎగ్గిడి భాస్కర్  బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి కేసుల వివరాలు సీఐ రమణమూర్తి ఎస్సై గోపతి సురేష్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసిపి  మాట్లాడుతూ పోలీస్  స్టేషన్   ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉండాలన్నారు. స్టేషన్ వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ పెట్టకుండా తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టేషన్ వచ్చే సందర్శకులు ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెదలాలని రోడ్డు భద్రత సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా నేరాలు అదుపు చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో రాష్ డ్రైవింగ్ బైక్ రైడింగ్ లాంటివి జరిగితే వాళ్లని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇవ్వాలని మార్పు రాకుంటే కేసులు నమోదు చేయాలన్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై వాహనదారులకు అవగాహన కల్పించాలని గంజాయి ఓపెన్ డ్రింకింగ్ పేకాట లాంటివి మన పరిధిలో లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండాలని అన్నారు. అనంతరం రిసెప్షన్‌తో పాటు సిసిటిఎన్‌ఎస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలి

## డ్రైనేజీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి



**వరంగల్ బ్యూరో, ఆగస్టు 05 ( జనం సాక్షి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలోని మార్కెట్లలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టి ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. బుధవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎర్ర ప్రియాంకతో కలిసి కమిషనర్ లక్ష్మీపురం మార్కెట్‌ను సందర్శించి పారిశుద్ధ్య పరిస్థితులు, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్కెట్ పరిధిలో ప్రతిరోజూ ఉత్పత్తి అవుతున్న ఘన వ్యర్థాలను ఆలస్యం లేకుండా సకాలంలో తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రాంపూర్ డంపింగ్ యార్డుకు తరలించడంలో జాప్యం ఏర్పడుతున్న నేపథ్యంలో, చెత్తను ముందుగా బాలసముద్రం ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు తరలించి అక్కడి నుంచి శాస్త్రీయ పద్ధతిలో తరలించే విధంగా కార్యాచరణ రూపొందించాలని పారిశుద్ధ్య అధికారులను ఆదేశించారు. మార్కెట్ పరిసరాల్లో ఎటువంటి అపరిశుభ్ర పరిస్థితులు ఏర్పడకుండా ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, దోమల నివారణ కోసం క్రమం తప్పకుండా ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మార్కెట్‌లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని ప్రధాన మురుగు కాలువలు, డ్రైనేజీలను నిరంతరం శుభ్రం చేస్తూ వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్--నాన్‌వెజ్ మార్కెట్‌ను కమిషనర్ పరిశీలించారు. మార్కెట్‌లో వ్యాపారులు, వినియోగదారులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌వో మరియు ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సీహెచ్‌వో లక్ష్మారెడ్డి, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్‌బాబు, సంబంధిత అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై మిల్స్ కాలనీ పిఎస్ ఆధ్వర్యంలో అవగాహన

## విద్యార్థులకు శిఖర లేఖనం పోటీలు



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 05 (జనం సాక్షి):**"సురక్షా కా తిరంగా" కార్యక్రమంలో భాగంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ., సబ్-ఇన్‌స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో శంభునిపేట జంక్షన్ వద్ద సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ అవగాహన ర్యాలీ, మానవహారం, సైబర్ భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, ఓటీపీ మోసాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ పెట్టుబడి పథకాలు, సోషల్ మీడియా మోసాలు వంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పబ్లిక్ స్కూల్లో "సురక్షా కా తిరంగా" అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సైబర్ భద్రత, జాతీయ భద్రత అంశాలపై తమ సృజనాత్మక చిత్రాలను ప్రదర్శించారు. చిత్రలేఖన పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు డైరీలను బహుమతులుగా అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# పంకెన కేజీబీవీలో వరుస చోరీలు

## ప్రశ్నార్థకంగా మారిన విద్యార్థినుల భద్రత



**పలిమెల ఆగస్టు 05 (జనం సాక్షి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల పరిధిలోని పంకెన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వరుస చోరీలతో వివాదాలకు నిలయంగా మారుతోంది. పేద, వెనుకబడిన విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు భద్రత కల్పించాల్సిన పాఠశాలలో వరుసగా వస్తువులు మాయమవుతుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల పాఠశాలకు చెందిన సుమారు రెండు లక్షల రూపాయల విలువైన డిజిటల్ టీవీ మాయమై మూడు నాలుగు రోజులు కావస్తున్నా, ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేకపోవడంపై స్థానికంగా తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వరుస చోరీలు... నిద్రపోతున్న నిఘా నేత్రాలు! పాఠశాలలో భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కన్నుగప్పి వరుసగా వస్తువులు మాయమవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది. సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేయడం లేదా? లేక ఉద్దేశపూర్వకంగానే నిఘా నేత్రాలను నిద్రపుచ్చుతున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేవలం టీవీ మాత్రమే కాకుండా, గతంలో కూడా పాఠశాలకు వచ్చిన ఆహార పదార్థాలు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థినులకు పంపిణీ చేయాల్సిన నోట్‌బుక్స్, బ్లాంకెట్లు సైతం మాయమైనట్లు స్థానికంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భద్రతపై విద్యార్థినుల తల్లిదండ్రుల ఆందోళన నిరంతరం పటిష్టమైన భద్రత మధ్య ఉండాల్సిన కేజీబీవీలో వస్తువులే రక్షణ లేకుండా పోతుంటే, అక్కడ చదువుకుంటున్న విద్యార్థినులకు భద్రత ఎక్కడుందంటూ వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెల కొనడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంకెన కేజీబీవీబి పాఠశాల ఎస్ఓ నీ ఈ కథనంపై వివరణ అడుగగా రూమ్ తాళాలు వేసినట్టే ఉన్నాయి కానీ తలుపులు కొంచెం సందు కనబడేసరికి అనుమానం వచ్చి తాళం తీసి తలుపులు తెరిచి చూసేసరికి టీవీ కనపడలేదని దీనిపై పలిమెల ఎస్ఐ కి సమాచారం అందించామని తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల మౌనం వెనుక కథేంటి,ఇంత జరుగుతున్నా, ఘటనపై జిల్లా స్థాయి అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం, నివేదికలు కోరక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాధ్యులపై చర్యలు తీసుకోకుండా అధికారులు మౌనం వహించడం వెనుక ఎవరున్నారు? అధికారులను ఎవరైనా ప్రభావితం చేస్తున్నారా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఉన్నతాధికారులు స్పందించాలి. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ, సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పంకెన కేజీబీవీలో సమగ్ర విచారణ జరిపించాలి. మాయమైన టీవీతో పాటు గతంలో మాయమైన నిత్యావసరాల గుట్టు రట్టు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థినులకు పూర్తిస్థాయి భద్రత కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రత్యామ్నాయ పంటలతో అధిక ఆదాయం సాధించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**దేవరుప్పుల, ఆగస్టు 5 (జనం సాక్షి):**దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామంలో రైతు నరేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. మల్బరీ, పట్టు పురుగుల పెంపకం, ఆయిల్ పామ్, మునగ పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వరికి బదులుగా నువ్వులు, కందులు, పెసర్లు, మినుములు, కుసుమ, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి నీటిని ఆదా చేసుకుంటూ అధిక ఆదాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఏఓ అంబికా సోని, ఎంఏఓ మనోహిత్, ఏఈఓ సాయి కిరణ్, గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అమ్మ పాలే అమృతం శిశువు ఆరోగ్యానికి తొలి భరోసా



**దేవరుప్పుల ఆగస్టు 5(జనం సాక్షి)**దేవరుప్పుల మండలం చిన్నమాడూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ముర్ర మాట్లాడుతూ, పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు పట్టించడం ద్వారా సంపూర్ణ పోషకాహారం, రోగనిరోధక శక్తి లభిస్తాయని తెలిపారు. తల్లిపాలే శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తొలి రక్షణ కవచమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు కళావతి, డాక్టర్ మనోజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఏఎన్ఎం పద్మశ్రీ, అంగన్వాడీ టీచర్లు నర్మద, హైమావతి, లలిత, ఆశా వర్కర్లు స్వప్న, అనిత, జ్యోతి, శోభ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తల్లులకు తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, శిశు సంరక్షణపై పలు సూచనలు చేశారు.

# కాజీపేటలో జూద స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

## 10 మంది అరెస్ట్



**కాజీపేట ఆగస్టు 5: (జనం సాక్షి)**విశ్వసనీయ సమాచారం మేరకు కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాతిమా జంక్షన్ సమీపంలోని వీఆర్ఎం ఆర్కేడ్ ప్రీమియం ఒ లగ్జరీ రూమ్స్ లో జూదం నిర్వహిస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం రోజున ఉదయం దాడి నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 1,45,400 నగదు, 9 మొబైల్ ఫోన్లు, ఒక మోటార్‌సైకిల్, పేకాట కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల కోసం కాజీపేట పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. అరెస్టైన వారిలో బొల్లపెల్లి సమ్మయ్య, బొంత అర్జున్, యెల్లేష్ యాతరాజు, అరెల్లి శ్రీనివాస్, కలబోయిన అనిల్, బండ్ల శ్రీను, గోడి సనత్, జొన్నల మహేష్, కొయ్యడ నాగరాజు, గుంజ రాజు ఉన్నారు. ఈ ఆపరేషన్‌ను ఏసీపీ ఎ. మధుసూదన్ పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్లు బి. రాజు, జి. బాబులాల్, ఎస్ఐ కె. సుధాకర్ మరియు టాస్క్ ఫోర్స్ బృందం విజయవంతంగా నిర్వహించారు.

# వాతావరణ మార్పులతో దోమల విజృంభణ..!

- అసమయ వర్షాలు
- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ప్రజారోగ్యానికి పెనుముప్పు
ప్రత్యేక కథనం






లక్షణ చందా, ఆగస్టు 5 (జనం సాక్షి) వాతావరణంలో చోటుచేసుకుంటున్న వేగవంతమైన మార్పులు ప్రకృతిపైనే కాకుండా ప్రజారోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అసమయ వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలు, గాలిలో తేమ పెరగడం వంటి పరిస్థితులు దోమల సంతానోత్పత్తికి అత్యంత అనుకూలంగా మారాయి. ఫలితంగా గతంలో వర్షాకాలానికే పరిమితమైన దోమల బెడద ఇప్పుడు ఏడాది పొడవునా కొనసాగుతోంది. గ్రామాలు, పట్టణాల్లో చిన్న చిన్న గుంతల్లో నిల్వ ఉండే నీరు, డ్రైనేజీలు, చెత్త కుప్పలు, పాడైన టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, కూలర్లు, నీటి ట్యాంకులు దోమలకు ఆశ్రయంగా మారుతున్నాయి. పారిశుద్ధ్య లోపం సమస్యను మరింత తీవ్రం చేస్తోంది. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రతి సంవత్సరం వేలాది మందిని ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు ఎక్కువ ప్రమాదానికి గురవుతున్నారు. వాతావరణ మార్పుల కారణంగా ఈ వ్యాధులు గతంలో లేని ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వైద్యులు సూచిస్తున్న ప్రకారం, జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్ల నొప్పులు, నీరసం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలి. స్వయంగా మందులు వాడకుండా వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

### ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి.
నీటి ట్యాంకులు, కూలర్లను వారానికి ఒకసారి శుభ్రం చేయాలి.
దోమతెరలు, దోమల నివారణ పరికరాలు వినియోగించాలి.
చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రత పాటించాలి.
జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలి.

### అధికారులకు సూచనలు

గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి.
దోమల నివారణకు ఫాగింగ్, యాంటీ లార్వా మందుల పిచికారీని క్రమం తప్పకుండా చేపట్టాలి.
ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దోమల నివారణ చర్యలను విస్తృతంగా ప్రచారం చేయాలి.
వాతావరణ మార్పులు అనివార్యమైన సవాలుగా మారుతున్న ఈ సమయంలో దోమల నియంత్రణలో ప్రభుత్వం, స్థానిక సంస్థలు, ప్రజలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది. పరిశుభ్రమైన పరిసరాలు, అప్రమత్తత, సమయానుకూల వైద్య సేవలతోనే దోమల వల్ల వచ్చే వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చు.

# రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



రామకృష్ణాపూర్, ఆగస్ట్ 05(జనంసాక్షి): రవీంద్రఖని రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. జీఆర్పి ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కుమ్మరి రాజనర్సు(60)గా గుర్తించినట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

# కనకదుర్గ ఆలయంలో ఆషాడమాస బోనాలు



రామకృష్ణాపూర్, ఆగస్ట్ 05(జనంసాక్షి): పట్టణంలోని ఓల్డ్ ఆర్కే-3 గని సమీపంలోని కనకదుర్గ ఆలయంలో ఆషాడమాస బోనాల జాతరను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు నెత్తిన బోనమెత్తుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అవధానిశర్మ, పూజారి కుమార్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు..

# మంత్రిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

### ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్



రామకృష్ణాపూర్, ఆగస్ట్ 05(జనంసాక్షి): రాష్ట్ర కార్మిక,గనులు, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజారమేష్ పై కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ గొడిసెల సంధ్యారాణి అయితే ఆమె భర్త అయిన రాజారమేష్ తానే చైర్మన్ లా వ్యవహరిస్తూ కమిషనర్ పై దుర్భాషలాడమే కాకుండా, మున్సిపాలిటీలో రౌడీ రాజకీయాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. బాల్క సుమన్ కు ఊడిగం చేస్తూ మంత్రి వివేక్, కాంగ్రెస్ కౌన్సిలర్లపై అసత్య ప్రచారాలు చేస్తున్న అతనికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయని అభివృద్ధిని రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలనలో ముఖ్యంగా చెన్నూరులో మంత్రి వివేక్ వెంకటస్వామి కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను కమిషనర్, మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని రాజారమేష్ కు సూచించారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎస్సీ సెల్ కమిటీలను త్వరలోనే వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు పుల్లూరి కళ్యాణ్, దాముఖ రమేష్, రాజ్ కుమార్, చంద్రయ్య, నక్క శ్రీనివాస్, జంగం కళ పాల్గొన్నారు..

# వర్షాకాలంలో పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్షణ

- దోమల నివారణకు మందు పిచికారీ
- గ్రామస్తులకు సర్పంచ్ అవగాహన



నెరడిగొండ ఆగస్టు (జనంసాక్షి): వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ సర్పంచ్ సిడమకి సుజాత గంగాధర్ సూచించారు. బుధవారం రోజున మండలంలోని లఖంపూర్ గ్రామంలో దోమల నివారణ చర్యల్లో భాగంగా ప్రత్యేకంగా దోమల మందును పిచికారీ చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని కోరారు.గ్రామ ప్రజల సహకారంతోనే డెంగీ,మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలి

- కాంగ్రెస్ కార్యకర్తలే పార్టీకి పునాది రాళ్ళు
- డా.నరేష్ జాదవ్ దిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు



నేరడిగొండ ఆగస్టు5(జనంసాక్షి):కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరు సైనికుల పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు డా.నరేశ్ జాదవ్,బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ లు అన్నారు. బుధవారం రోజున ఏఐసిసి,టిపిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో విస్తృత పర్యటన చేస్తున్న డా నరేష్ జాదవ్ మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం.బాపు రావు బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ లతో కలిసి ఆదిలాబాద్ పీసిసి మెంబెర్ ఏలేటి అశ్విన్ రెడ్డి మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు సాజిద్ ఖాన్‌లు కలసి ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండల కేంద్రంలోని నూతన మండల కాంగ్రెస్ కమిటి కార్యాలయాన్నీ ప్రారంభించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన మండల కమిటీల నియామకంలో ఎలాంటి వర్గ విభేదాలకు తావులేకుండా అందరినీ కలుపుకొని పోవాలని, సామాజిక న్యాయం పాటిస్తూ పారదర్శకంగా కమిటీలను సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి మండల కమిటీలో మండల అధ్యక్షునితో కలిపి మొత్తం 21 మంది సభ్యులు ఉండాలి.పార్టీ కమిటీలలో మహిళా నాయకులకు,కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని మండల స్థాయి కమిటీ,గ్రామస్థాయి కమిటీలు,బూత్ స్థాయి,కమిటీలు,ఏర్పాటు ప్రక్రియను ఆగస్టు 15 లోగా పూర్తి చేయాలని గడువు విధించారు. పార్టీ అభివృద్ధికి,ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే ప్రతి నాయకుడిని, కార్యకర్తను పార్టీ అధిష్టానం ఖచ్చితంగా గు గుర్తించి తగిన గౌరవం అందిస్తుందని హామీ ఇచ్చారు.మండల కన్వీనర్ ఎన్నికైన ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసులను వేధించడం ఆపాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ నేత జాన్సన్ నాయక్
- ఇంధన్పల్లి బాధితులను పరామర్శ



జన్నారం, ఆగస్టు 5 (జనం సాక్షి): ఇంధన్పల్లి ఘటనలో బాధితులను బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ పరిరక్షణ, టైగర్ జోన్ పేరుతో ఆదివాసీ, గిరిజనులను వేధించడం తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపి అర్హులైన ఆదివాసులకు పట్టాలు అందించామని గుర్తు చేశారు. 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం టైగర్ జోన్ పేరుతో విధించిన ఆంక్షలను మళ్లీ కొనసాగించడం దురదృష్టకరమన్నారు. ఆదివాసుల రాజ్యాంగబద్ధ హక్కులను కాపాడాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# టేకుమట్ల కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**టేకుమట్ల ఆగస్టు 05 జనంసాక్షి:**విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం లోని కస్తూర్బా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి ఆహార నాణ్యత పరిశుభ్రత తదితర అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ భోజనం రుచిగా ఉందా మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు రోజు మెనూ వివరాలు అడిగి తెలుసుకుంటూ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నంత లక్షయాలను సాధించాలని సూచించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు విద్యా ప్రమాణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్



కలెక్టర్ విజయలక్ష్మి తాసిల్దార్ స్వరూప రాణి ఎంఈఓ సుధాకర్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నాగపురి స్వప్న మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు కొడవటంచ దేవస్థాన డైరెక్టర్ తోట గట్టయ్య అంకుశాపూర్ సర్పంచ్ తోట సునీత సాగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి లచ్చిరెడ్డి రాజమౌళి వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శన సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ రేగొండ, (జనంసాక్షి):**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కలెక్టర్‌కు దేవస్థానం అధికారులు, పూజారులు సంప్రదాయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అర్చకులు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేసి వేదాశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. నిర్మిస్తున్న ప్రధాన ఆర్చ్, అతిథి గృహం పనులను చూశారు. ప్రతిరోజు వచ్చే భక్తుల సంఖ్య, వసతి సౌకర్యాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం సజావుగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భక్తుల



వసతులు, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి వేంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ రజాక్, పూజారులు పాల్గొన్నారు.

# సూరవీడు గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**నూగూర్ వెంకటాపురం జూలై 5(జనం సాక్షి ):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని సూరవీడు అంగన్వాడీ కేంద్రం లో సిడిపివో ఆర్ ఇందిరమ్మ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపివో ఆర్ ఇందిరమ్మ మాట్లాడుతూ పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరం అని అన్నారు. మొదటి ఆరు నెలలు పాటు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని అన్నారు. ఆహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు కొనసాగించాలని వివరించారు. తల్లి పాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా రోగ నిరోధక శక్తిని పెంచి అనేక వ్యాధుల నుండి రక్షణ ఇస్తాయని తెలిపారు. తల్లి,బిడ్డకు మధ్య అనుబంధం మరింత బలపడుతుందని తెలిపారు. అనంతరం సూరవీడు సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, శిశువుకు తల్లిపాలు అందించేలా కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. ఆరోగ్య




వంతమైన సహజ నిర్మాణానికి తల్లిపాల ప్రోత్సాహం ఎంతో అవసరం అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, సర్పంచ్ ఇర్ప మురళి, ఉపసర్పంచ్ కొరస మురళి, వార్డు సభ్యులు, పూనెం ప్రభాకర్, ఐసిడి ఎస్ సూపర్ వైజర్ చంద్రకళ ఏ ఎన్ ఎం లు కృష్ణ కుమారి, లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో మునిగి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**కాళేశ్వరం , ఆగస్టు 5 , ( జనం సాక్షి ).**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గోదావరి నది సాధారణ పుష్కర ఘాటు వద్ద నీటిలో మునిగి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. బుధవారం ఉదయం దాదాపు 60 సంవత్సరాలు కలిగిన వ్యక్తి గోదావరి నదిలో స్నానం చేయుటకు వచ్చి ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి మరణించాడు. స్థానికులు ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు తెలుపగా పోలీసులు అక్కడికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. ఉదయం 11 గంటలకు మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు మృతదేహాన్ని అంబులెన్సులో మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆ వ్యక్తి వివరాలు ఇంకా తెలియలేదు. అతని వివరాలు తెలిసిన వారు 8712658115, 8712658137 నెంబర్లకు ఫోన్ చేసి తెలపాలని , కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే వారం రోజులలో ఇద్దరు నదిలో పడి మృతి చెందారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా భక్తులు నదిలో లోపలికి వెళ్లకుండా జెండాలు ఏర్పాటు చేయాలని , గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని , అధికారులు ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ ఉండాలని గ్రామస్తులు , భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చిట్యాల వెలుగు బాలికల ఆశ్రమ పాఠశాలలో కుక్కల సైర విహారం



**చిట్యాల, ఆగస్టు 05(జనం సాక్షి ):**మండలంలోని వెలుగు బాలికల ఆశ్రమపాఠశాలలో కుక్కలు సైర విహారం చేస్తూ ఇద్దరు బాలికలను గాయపరిచినాయని, అదే విధంగా పాఠశాలనందు ఉన్న బాత్రూమ్ లు పరిశుభ్రంగా లేక బాలికలు అనేక అవస్థలు పడుతున్నారని సామాజిక ఉద్యమ కారుడు ఎలుకటి రాజయ్య అన్నారు. పాఠశాల నందు నిత్యం కుక్కలు ఇష్టారితిన ఉంటూ విద్యార్థినిలను గాయపరుస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాయని, కొన్ని రోజుల క్రితం ఇద్దరు విద్యార్థిని లను గాయపరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిదంగా బాత్ రూమ్ నందు పరిశుభ్రంగా లేక పోవడం మూలంగా విద్యార్తినులు అస్వస్థకు గురి అవుతున్నారని, అదేవిదంగా పాఠశాలలో విద్యార్థినుల తో గడ్డి తీపించే పనులు చేపిస్తున్నారని,ఇంత తతంగం జరుగుతున్న ప్రిన్సిపల్ పట్టించుకున్న పాపాన పోలేదని, ఇకనైనా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి కుక్కలు రాకుండా, పరిశుభ్ర వాతావరణంలో విద్యార్థినులు విద్యాభ్యాసం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు..

## నవజాత శిశువుకు తల్లి పాలే శ్రీరామ రక్ష



**కాళేశ్వరం , ఆగస్టు 5,( జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధిలోని కాళేశ్వరం గ్రామంలో ఐసిడిఎస్ ఈవో స్పందన ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపసర్పంచ్ సుధీర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహదేవపూర్ ఐసిడిఎస్ ఈవో స్పందన మాట్లాడుతూ ప్రసవం తర్వాత గంటలోపు పట్టించే ముర్రుపాలు ×స్త్ర+ మరియు ×స్త్రూ యాంటీబాడీ లను కలిగి ఉంటాయి కనుక అత్యంత వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటాయి అని అన్నారు. తల్లిపాలు మాత్రమే కల్తీ లేని సంపూర్ణ ఆహారం కావున ఆరు నెలల లోపు బిడ్డకు కేవలం తల్లిపాలు అందించాలని కనీసం రెండున్నర సంవత్సరాల వరకు ఇతర అనుబంధ పోషకాహారం తో పాటు కొనసాగించవలసిన ఆవశ్యకతను తెలియజేశారు. ఉత్సవాల్లో భాగంగా ఇద్దరు గర్భిణులకు శోభాయమానముగా శ్రీమంత వేడుకలను నిర్వహించారు. తొలిసారి తినిపించు అన్నప్రాశన తదుపరి అక్షరాభ్యాసం వేడుకలను అందరి చేతుల మీదుగా వేడుకలుగా జరిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ మరియు ప్రైమరీస్కూల్ హెడ్ మాస్టర్లు, టీచర్ లు, వార్డ్ మెంబర్లు, హెల్త్ సూపర్ వైజర్, హెల్త్ ఈవో, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.ద

## స్వచ్ఛ గ్రామం--ఆరోగ్యకరమైన గ్రామం లక్ష్యంగా అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ




**దేవరుప్పుల, ఆగస్టు 5 (జనం సాక్షి):**స్వచ్ఛ గ్రామం--ఆరోగ్యకరమైన గ్రామం లక్ష్యంగా మండలంలో ధారావత్ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలనే ఉద్దేశంతో అవగాహన పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ అనిత--రవీందర్ మాట్లాడుతూ, ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను విడిగా అందించడం ద్వారా గ్రామ పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు వ్యాధులను నివారించవచ్చన్నారు. గ్రామ ప్రజలందరూ పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా భావించి స్వచ్ఛ గ్రామ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కరుణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, ఉపసర్పంచ్ కమిలి, వార్డు సభ్యులు రాజేష్, కునుసోతు లింగ, ఏఎన్ఎం విజయ, అంగన్‌వాడీ టీచర్ అరుణ, బనోత్ కిషన్, హరి, గూగులోతు కిషన్, ధరావత్ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## చిట్యాల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం



**చిట్యాల, ఆగస్టు 05( జనం సాక్షి) :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో చిట్యాల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, గ్రామ అభివృద్ధి అవసరాలపై గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య బుధవారం ఎమ్మెల్యేకు సమగ్ర వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కలు, కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించారు. అలాగే రాతిమట్ట చెరువు కట్ట నిర్మాణం, చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ (హెచ్‌డీసీ) ఏర్పాటు, ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, పీడియాట్రిక్ వార్డును ప్రారంభించడం, గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం, నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం, గ్రామంలో నెలకొన్న విద్యుత్ సరఫరా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

# దేవరుప్పుల మండల పి.ఆర్.టి.యు.టి.ఎస్ నూతన కమిటీ ఎన్నిక



**దేవరుప్పుల ఆగస్టు 5(జనం సాక్షి)** దేవరుప్పుల మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పి.ఆర్.టి. యు-టి ఎస్ సంఘ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గంను ఏక గ్రివాంగ ఎన్నుకొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతో పాటు ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం పోరాడతామని ఈ సందర్భంగా కమిటీ తీర్మానించింది. దేవరుప్పుల మండల శాఖ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు గోలి తిరుపతి రెడ్డిఅధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా జనగామ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్ రెడ్డి హాజరై సభ్యులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియ: ఎన్నికల అధికారి అంబటి అంజయ్య ఆధ్వర్యంలో రాబోయే రెండేళ్ల కాలానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రకటించి వెంటనే అమలు: 50% ఫిట్‌మెంట్‌తో కూడిన పీఆర్‌సీ నివేదికను వెంటనే అమలు చేయాలి తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. జీవో 25 సవరించి ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని ప్రభుతాన్ని కోరారు.జీవో 11, 12లను సవరించి, బి.ఎడ్ అర్హత గలవారికి పీఎస్‌హెచ్‌ఎం ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. సిపిఎస్ (జూలా) ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (రూలా) పునరుద్ధరించాలన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్చేశారు. అనంతరం మరో రెండు సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గం ను ఏక గ్రివాంగ ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా గోలి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఓడపల్లి ప్రవీణ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు ఎస్ మదన్మోహన్ రెడ్డి, మహిళ అసోసియేట్ అధ్యక్షులు జి సుహాసిని, ఉపాధ్యక్షులు దేశ బోయిన రామన్న, మహిళా ఉపాధ్యక్షులు తాటి జ్యోతి, కార్యదర్శులుగా ఎండి ఖజానాసీరుద్దీన్, కొంగ వెంకటేశ్వర్లు జి అనిత, జి కళ్యాణి లను ఎన్నుకోగా ఎన్నికల నిర్వహణ అధికారిగా అంబటి అంజయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా బాధ్యులు మరియు మండల పరిధిలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టేకుమట్ల కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

## చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**టేకుమట్ల ఆగస్టు 05 జనంసాక్షి** విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం లోని కస్తూర్బా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి ఆహార నాణ్యత పరిశుభ్రత తదితర అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ భోజనం రుచిగా ఉందా మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు రోజు మెనూ వివరాలు అడిగి తెలుసుకుంటూ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నంత లక్ష్యాలను సాధించాలని సూచించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు విద్యా ప్రమాణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తాసిల్దార్ స్వరూప రాణి ఎంఈఓ సుధాకర్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నాగపురి స్వప్న మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు కొడవటంచ దేవస్థాన డైరెక్టర్ తోట గట్టయ్య అంకుశాపూర్ సర్పంచ్ తోట సునీత సాగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి లచ్చిరెడ్డి రాజమౌళి వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పొలంలో ఫామ్ పాండ్ నిర్మించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ రేగొండ, (జనంసాక్షి):** ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రతి రైతు తమ పొలాల్లో ఫామ్ పాండ్ నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం రేగొండ మండలం గూడెపల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్, రైతు లింగంపల్లి సంతోష్ రావు పొలంలో నిర్మించిన ఫామ్ పాండ్ ను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల సంరక్షణ చాలా ముఖ్యమని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి నీటి కొరతను అధిగమించవచ్చన్నారు. సంతోష్ రావు ప్రయత్నం ఇతర రైతులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఫామ్ పాండ్ లలో నిల్వ ఉన్న నీరు వర్షాలు లేనప్పుడు పంటలను కాపాడుతుందని, చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయం వస్తుందని వివరించారు. విబిజి రాంజీ పథకం, ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన ద్వారా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. విబిజి రాంజీ పథకం కింద ఫామ్ పాండ్ ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. జిల్లాలో ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన కింద 214 ఫామ్ పాండ్ లు మంజూరై, 170 ప్రారంభం కాగా 131 పూర్తయ్యాయన్నారు. విబిజి రాంజీ పథకం కింద 372 మంజూరై, 78 పనులు జరుగుతున్నాయన్నారు. ఫామ్ పాండ్ ల నిర్మాణంలో మన జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి అధికారి బాలకృష్ణ, మండల అభివృద్ధి అధికారి వేంకటేశ్వర్లు, నయాబ్ తహసీల్దార్ రజాక్, గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు అధికారి సంతోష్ రెడ్డి, సర్పంచ్ రాజేశ్వరావు, రైతులు పాల్గొన్నారు.

# ధర్మో రక్షతి రక్షితః వృక్షో రక్షతి రక్షితః చెట్లు నాటుదాం

## సర్పంచ్ బి సుందిళ్ల శంకరమ్మ భూమయ్య



**తాండూర్, ఆగస్టు 05(జనం సాక్షి)** బి"వృక్షో రక్షతి రక్షితః"బి - అనే ఆదర్శ సూక్తిని అనుసరించి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా బోయపల్లి గ్రామపంచాయతీ బిప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశారు, పూల మొక్కల పంపిణీ కార్యక్రమంబి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ బి సుందిళ్ల శంకరమ్మ భూమయ్యబి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ మనవి: దయచేసి అందరూ మొక్కలను స్వీకరించి వాటిని భవిష్యత్ తరాల కోసం కాపాడాలని కోరుతున్నాము. వృక్షాలు అన్ని విధాలుగా మనల్ని, మన భవిష్యత్తును కాపాడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బినల్లుల మహేష్, వార్డు సభ్యులు, కాలనీ మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు




**రామకృష్ణాపూర్,ఆగస్టు 05(జనంసాక్షి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు, మందమర్రి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక మదర్ థెరిసా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం (సైబర్ క్రైమ్),(ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్) నిర్వహించారు.. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మోసాల పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లను క్లిక్ చేయకూడదని అవగాహన కల్పించారు. ఏవైనా సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు గానీ, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో గానీ ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లేష్, కానిస్టేబుల్స్ సంతోష్, విశ్వనాథ్, సురేందర్, హోంగార్డు శ్రావణ్ కుమార్, పాఠశాల యాజమాన్యం, డైరెక్టర్ బరిగెల సతీష్, బబ్బెర లక్ష్మణ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కుబీర్ మండలంలో చిరుత భయం

- బ్రహ్మేశ్వర్‌లో మేక మృతి!
- చిరుత పులి దాడేనని అనుమానం





**కుబీర్, ఆగస్టు 05, (జనంసాక్షి):** కుబీర్ మండల పరిధిలోని బ్రహ్మేశ్వర్ గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఒక మేక అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. చిరుతపులి దాడి చేయడం వల్లే మేక మరణించి ఉంటుందని అటవీ శాఖ అధికారులు బలంగా అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ ఎఫ్‌బీఓ రాజేష్, పశువైద్య సిబ్బంది, గ్రామంలోని ప్రజాప్రతినిధులు బుధవారం ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. మృతి చెందిన మేక శరీర భాగాలపై ఉన్న గాయాలను, అక్కడ ఉన్న గుర్తులను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు సేకరించారు. ఇటీవల మండలంలోని దోడర్న అటవీ ప్రాంతంలోనూ ఆవుల మందపై చిరుత దాడి చేసి, ఒక ఆవును దారుణంగా చంపేసిన ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటన మరువకముందే ఇప్పుడు బ్రహ్మేశ్వర్ గ్రామ శివారులో మరోసారి మేకపై దాడి జరగడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వన్యప్రాణుల సంచారం పెరిగినందున రైతులు, పశువుల కాపరులు పంట పొలాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లకుండా, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు.

# అనుమానాస్పద లింకులు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోవద్దు

### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు కొత్త రూపాల్లో పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటేనే వాటిని నివారించవచ్చని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని కాకతీయ ఉష్ణ విద్యుత్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు “సురక్షా కా తిరంగా” కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆన్‌లైన్ లావాదేవీలు చేసేటప్పుడు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, రహస్య సంఖ్యలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. డిజిటల్ అరెస్టు, పెట్టుబడి, వాణిజ్యం, పత్రాల ధృవీకరణ, పార్ట్‌టైం ఉద్యోగాలు, రుణ యాప్‌లు, క్రిప్టో కరెన్సీ పెట్టుబడులు పేర్లతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే మొదటి గంట చాలా కీలకమని, వెంటనే 1930 సహాయవాణికి కాల్ చేయాలని లేదా సైబర్ నేరాల వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. తక్షణమే ఫిర్యాదు చేస్తే మోసపోయిన సొమ్మును నిలిపివేసి తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. రుణాల కోసం యాప్‌లను ఆశ్రయించకుండా బ్యాంకుల ద్వారానే తీసుకోవాలని, అధిక లాభాల ఆశతో క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఇన్‌చార్జి ప్రధాన ఇంజనీర్ కోటేశ్వరరావు, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, గణపురం సిఐ కర్ణాకర్ రావు, కేటీపీపీ అధికారులు, ఉద్యోగులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



**నర్సంపేట ఆగస్టు 5 (జనం సాక్షి)** నర్సంపేట పట్టణంలోని సివిల్ హాస్పటల్లో ప్రాజెక్టు సిడిపిఓ మధురిమ నేతృత్వంలో హాస్పిటల్ లో ఉన్న బాలింత స్త్రీలందరి దగ్గరికి వెళ్లి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ బుధవారం వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,కనీసం నీళ్లు కూడా పట్టకూడదని స్పష్టం అన్నారు.ప్రసవించిన వెంటనే వచ్చే ముర్రుపాలు శిశువుకు ఎంతో శ్రేయస్కరమని,ఇది బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకాలా పనిచేస్తుందని తెలిపారు.తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు మధ్య అనుబంధం పెరగడమే కాకుండా,శిశువు మానసిక మరియు శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుంది.ఆగస్టు 1 నుండి 7 వరకు జరిగే ఈ వారోత్సవాల్లో అంగన్వాడీ కేంద్రాలు,ఆరోగ్య కేంద్రాల వారు మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ఐసిడిఎస్. వారు నిర్వహించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని చెప్పే విషయాలను,నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి తల్లులందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు సిడిపిఓ మధురిమ మాట్లాడుతూ.ఐసిడిఎస్ లో ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల ప్రాముఖ్యతపై వారోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు..గర్భిణీ స్త్రీలకు మరియు బాలింత స్త్రీలకు వారు ఆరోగ్యంగా ఉండటానికై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది..ఈ ముర్రిపాలు అనేవి ఆరు నెలలకు వచ్చేటివి వీటిని పసుపు పచ్చ పాలు అని అంటారని..వీటిని బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు అందించాలని..ఎట్టి పరిస్థితుల్లో సీసా పాలు పిల్లలకు తాగించకూడదని అన్నారు..ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని..తల్లులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశామని..బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు శిశువుకు మొదటి టీకా లాంటివని,దీనిని ఖచ్చితంగా పట్టించాలని తెలిపారు.బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లులలో రొమ్ము క్యాన్సర్,అండాశయ క్యాన్సర్ వంటి ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు.తల్లిపాలు బిడ్డ శారీరక ఎదుగుదలకే కాకుండా మానసిక వికాసానికి మరియు మేధోశక్తి పెంపొందడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీరామోజు రోజా రాణి,బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనిషా ప్రకాష్,. జ్యోతి,అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, ఆర్ ఎం ఓ డాక్టర్,నర్సింగ్ సూపరింటెండెంట్ ఆనంద అర్పాన,సూపర్వైజర్స్ అరుణ,రమ,ప్రాజెక్ట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు గొర్రె రాధ,బతిని శిరీష,లోకల్ అంగన్వాడి టీచర్స్,ఆశ వర్కర్స్, యూనిట్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దు

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి. డిసిపి ధార కవిత



**హనుమకొండ (ప్రతినిధి, ఆగస్టు 5 (జనం సాక్షి)** :దురాశ, అవగాహన లేమిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని, అప్రమత్తతతో వ్యవహరిస్తేనే ఇటువంటి నేరాలను నివారించవచ్చని హనుమకొండ డీసీపీ ధార కవిత అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి, డీసీపీ ధార కవిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కంప్యూటర్లు, ఇంటర్నెట్, డిజిటల్ పరికరాల వినియోగం పెరిగిన నేపథ్యంలో ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా సైబర్ నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.సైబర్ నేరగాళ్లు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రయోజనాలు, తక్కువ ధరలకు వస్తువుల విక్రయం, ఉద్యోగ అవకాశాలు, పెట్టుబడులపై అధిక లాభాలు వంటి ఆశాజనకమైన ఆఫర్లతో ప్రజలను వలలో వేసుకుంటున్నారని చెప్పారు. అనంతరం ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం, డెబిట్, క్రెడిట్ కార్డు సమాచారం, వ్యక్తిగత వివరాలను ఫోన్ కాల్స్, మెసేజ్‌లు లేదా లింకుల ద్వారా సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు.యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలను నమ్మి పెట్టుబడులు పెట్టరాదని, అపరిచిత వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత లేదా బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, ఉన్నత విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయనే ఆశ చూపి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నివారణకు అప్రమత్తంగా ఉంటూ, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ శ్రీనివాస్, డిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు పింగిలి ప్రశాంత్ రెడ్డి, నరసింహారావు, డీఆర్‌డీఓ మేన శ్రీనుతో పాటు జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### డిఎస్పీ సూర్యనారాయణ



**మల్హర్,ఆగస్టు 05(జనంసాక్షి)**మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో బుధవారం కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, కాటారం సిఐ నాగార్జున రావు తో కలిసి కొయ్యూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ భవన సదుపాయాలు, సిబ్బంది హాజరు, స్టేషన్ రికార్డులతో పాటు ఆన్‌లైన్ రికార్డుల నిర్వహణను వారు కూలంకషంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సివిల్ మరియు టీజీఎస్పీ సిబ్బందితో డిఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని, సిబ్బంది తమ విధులకు సంబంధించిన స్పష్టత కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్ఐ మహేందర్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పే స్కేల్ అమలు చేయాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేత



**చిట్యాల, ఆగస్టు 05( జనం సాక్షి):**బుధవారం రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు చిట్యాల మండల ఉపాధి హామీ వీబీ జి రామ్ జి ఉద్యోగులు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకి,అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మేడంకి వినతి పత్రంలు ఇచ్చి వెంటనే పే స్కేల్ అమలును ఇతర న్యాయ్య పరమైన అంశాలు సహకరించవలసిందిగా కోరడమైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ పే స్కేల్ రెగ్యులర్ అమలు చేయుటకు ఈరోజు సాయంత్రం సమావేశం ఉన్నందున అట్టి సమావేశంలో పే స్కేల్ అమలు చేయాలని మంత్రి సీతక్కని కోరుతానని శాసనసభ్యులు హామీ ఇవ్వడం జరిగినది. పేస్కేల్ అమలును ఇతర న్యాయ్యమైన అంశాలు సహకరించవలసిందిగా ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఉద్యోగులు ఏపీవో హీరా. అలీం,ఈసీ సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్స్ స్వామి, ప్రవంతి, అపర్ణ, కంప్యూటర్ ఆపరేటర్స్ రాజు , వేణు పాల్గొన్నారు.

# వివాదాలుంటే లోక్ అదాలత్ లో రాజీ చేసుకోండి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**కేసుల్లో చిక్కి ఇబ్బంది పడే పేదవారికి న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందని జిల్లా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ద్వారా కొంపెల్లి, తండా, గొర్లవేడు, హన్ సాన్ పల్లి గ్రామాల్లో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించారు కోర్టు కేసుల్లో ఇబ్బందులు పడేవారు, ప్రామిసరీ నోటు వివాదాలు, కుటుంబ, సివిల్ కేసుల్లో చిక్కుకున్న వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు కాల్ చేయాలన్నారు. సంస్థ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు.సూపరింటెండెంట్ రఘురామ్ మాట్లాడుతూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని, ఏవైనా వివాదాలు ఉంటే రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి సర్పంచ్ సడాల శ్రీకాంత్, ఉపసర్పంచ్ మర్రి శ్రీనివాస్, తండా సర్పంచ్ పాల్తీయా నిర్మలా సతీష్, ఉపసర్పంచ్ గుగులోత్ వాలు నాయక్, గొర్లవేడు సర్పంచ్ లావణ్య సాగర్ రెడ్డి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది అంబాల దేవేందర్, కే. వెంకటేష్, ఎం. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు సాగు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ రేగొండ, (జనంసాక్షి):** తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సాధించేందుకు రైతులు సాంప్రదాయ పంటల సాగుకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ, అంతర పంటల సాగు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం రేగొండ మండలం రామన్నగూడెం తండా శివారులో రైతు శ్రీరాముల రఘుపతి రెండు ఎకరాల పొలంలో చేపట్టిన అంతర పంటల సాగును కలెక్టర్ పరిశీలించారు. ఒకే పొలంలో దానిమ్మ, జామ, కొబ్బరి, అరటి, మొక్కజొన్న తదితర పంటలను సమర్థవంతంగా సాగు చేస్తున్న రఘుపతిని అభినందించారు. తక్కువ నీటితో బహుళ పంటల సాగు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని ఇస్తుందని తెలిపారు. రఘుపతి చేసిన ప్రయోగం జిల్లాలోని ఇతర రైతులకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, సాంకేతిక సహాయాన్ని రైతులు వినియోగించుకోవాలని



సూచించారు. రైతులు కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చి, మారుతున్న వాతావరణానికి అనుగుణంగా పంటలు ఎంచుకుంటే ఆర్థికంగా బలపడతారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి తిరుపతి, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ప్రోత్సహిస్తూ మెరుగైన భవిష్యత్తును అందించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మావల ఆగస్ట్ 06( జనం సాక్షి):** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సాంకేతిక పరిజ్ఞానం, నిపుణుల వైద్య సేవలు అందిస్తూ మెరుగైన భవిష్యత్తును అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని డబ్ల్యూ కన్వేషన్ హాలులో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాల గల పిల్లల తల్లిదండ్రులకు నిర్వహించిన ఒకరోజు అవగాహన సదస్సులో డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజ్యలక్ష్మితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా బాలకేంద్రం చిన్నారులు చేసిన స్వాగత నృత్య ప్రదర్శన ఆహ్వానితులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భవిత సెంటర్లలో ఏఐ (కృత్రిమ మేధ) సాంకేతికతతో పాటు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ అందుబాటులోకి తెస్తున్నామని, ఫిజియోథెరపిస్టులు, స్పీచ్ థెరపిస్టులను నియమించి పిల్లలకు తగిన శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. భవిత సెంటర్లలో ఇచ్చే చికిత్సలు, శిక్షణలో ఎలాంటి విరామం రాకుండా తల్లిదండ్రులు ప్రతిరోజూ తమ పిల్లలను సెంటర్లకు పంపించాలని సూచించారు. మధ్యలో గ్యాప్ వస్తే పిల్లలు కోలుకునే ప్రక్రియ మరింత ఆలస్యమవుతుందన్నారు. గర్భధారణ సమయంలోనే 'టీఫా' స్కాన్ ద్వారా పిల్లలలో వచ్చే లోపాలను ముందే గుర్తించవచ్చుని, జన్మించిన వెంటనే సమస్య ఉన్న పిల్లలను 'రిమ్స్' లోని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కి తీసుకెళ్లి వైద్యం అందిస్తే త్వరగా సాధారణ స్థితికి వస్తారని వివరించారు. దివ్యాంగ పిల్లల కోసం ప్రభుత్వం రవాణా, రీడింగ్, ఎస్కోర్ట్ అలవెన్సులు, స్టైఫండ్ వంటి సదుపాయాలను నేరుగా అందిస్తోందని తెలిపారు. త్వరలోనే అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని, దీనికోసం ప్రతి ఒక్కరూ యూడిఐడి కార్డ్, బెంచ్ మార్క్ డిసేబిలిటీ సర్టిఫికెట్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. 'దివ్యాంగుల హక్కుల చట్టం 2016' ద్వారా ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెరిగాయని గుర్తుచేశారు. ఇటీవలే జరిగిన రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడల్లో




ఆదిలాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పిల్లల్లోని ప్రతిభను ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల భవిష్యత్తుకు భరోసానిస్తూ, వారిని సమాజంలో ఉన్నత స్థాయికి తీసుకురావడం మనందరి సామాజిక బాధ్యతని పిలుపునిచ్చారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలలో అపారమైన ప్రతిభ ఉంటుందని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సాధిస్తారని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎంతో ఓపికతో, ప్రేమతో ఈ పిల్లలను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం, విద్యాశాఖ ద్వారా అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఉన్నత విద్యా అవకాశాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. పిల్లలను ఇళ్లకే పరిమితం చేయకుండా, సమాజంలో ముందుకు నడిపించేందుకు అవగాహన పెంచాలని సూచించారు. సమాజంలో ఇబ్బందులు పడుతున్న ఇతర కుటుంబాలకు సైతం ధైర్యాన్ని నింపి, ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.అనంతరం పలువురు ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను కలెక్టర్, కార్యదర్శి సన్మానించారు.ఈ అవగాహన సదస్సులో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు గంగారాం, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సాధన, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ జగదీశ్వర్, జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వారి తల్లిదండ్రులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పశువుల ఆసుపత్రి

### ఆసుపత్రికి మరమ్మతులు చేయాలని కోరుతున్న రైతులు



**భీమిని ఆగస్టు 5 జనం సాక్షి** మండల కేంద్రంలో గత 30 సంవత్సరాల క్రితం నిర్మించిన పశువుల ఆసుపత్రి నేడు శిథిలావస్థలో దర్శనమిస్తోంది. అధికారులు మరమ్మతుల విషయంలో దృష్టి సారించకపోవడంతో పూర్తిస్థాయి లో శిథిలావస్థకు చేరి వర్షాకాలం స్లాబ్ నుండి నీరు కిందికి జారుతూ చిత్తడిగా మారుతుంది దీంతో అక్కడ పనిచేసే సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించకపోతే కూలిపోయే పరిస్థితి కనిపిస్తోంది. వైద్యుడు వర్షం వచ్చిందంటే ఆసుపత్రిలో ఉండకుండా రహదారిపైనే పశువులకు వైద్యం చేస్తూ కాలం వెళ్ళదిస్తున్నాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మరమ్మతుల విషయంపై దృష్టి సారించి ఆసుపత్రికి వెంటనే మరమ్మతులు చేయాలని రైతుల కోరుతున్నారు. నిర్మించిన నాటినుండి ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులకు పశువుల ఆసుపత్రి నోచుకోలేదు ఉన్నతాధికారులు వచ్చి పోతుంటారు కానీ మరమ్మతులపై చర్యలు తీసుకొని పరిస్థితి ఇక్కడ కనిపిస్తోంది. ఎప్పుడూ 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆసుపత్రికి దిక్కు దశ లేకుండా పోయింది. భారీ వర్షాలు కురిచినప్పుడు అక్కడ పని చేసే సిబ్బంది అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇప్పటికైనా పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి తక్షణమే మరమ్మతులు చేసి బాగుపరచాల్సిన అవసరం అవశ్యకత ఎంతైనా ఉంది.

## కొత్తూరు యూపీఎస్ పాఠశాలకు మోటార్ స్టార్టర్ ఏర్పాటు




**నెన్నెల, ఆగస్టు 5 (జనం సాక్షి)** కొత్తూరు గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కొత్త మోటార్ స్టార్టర్‌ను ఏర్పాటు చేశారు. పాఠశాలలో తాగునీటి కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రధానోపాధ్యాయుడు రవీందర్ కొత్తూరు కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జలీల్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన సమస్యను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా, వారి ఆదేశాల మేరకు మోటార్ స్టార్టర్ ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయుడు స్వామి, కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జలీల్, వార్డు సభ్యుడు బాయిని రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు కట్న రమేష్, దూట రాజలింగు, చెలకాల సాయి, చిదం సంతోష్, కార్తె బాపు, అర్క సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమం



**రామకృష్ణాపూర్, ఆగస్టు 05 (జనంసాక్షి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1 నుంచి 7 వరకు) సందర్భంగా రామకృష్ణాపూర్‌లోని కాకతీయ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ ఆదేశాల మేరకు, ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. మధుకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డా. లలిత పాల్గొని గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం, తొలి ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఆమె వివరించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే తల్లి ఆరోగ్య పరిరక్షణలోనూ తల్లిపాల ప్రాధాన్యం ఎంతో ఉందని పేర్కొన్నారు.ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని డా. లలిత సూచించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## వర్షాభావంతో ఆరుతడి పంటలు వేసుకోవాలి



**జన్నారం జూలై 27 (జనం సాక్షి):** వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుడు (ఏడీఏ) ఎం. కృష్ణ సూచించారు. జన్నారం మండలంలోని పొనకల్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎల్ నీనో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదవుతోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో వరి సాగు చేస్తే పంట చివరి దశలో నీటి కొరత కారణంగా నష్టపోయే అవకాశం ఉందని చెప్పారు. అందువల్ల రైతులు జొన్న, పెసర, కంది, మినుములు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు

# విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన పెంచాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత,ఐపిఎస్

**వరంగల్ బ్యూరో, ఆగస్టు 05 (జనం సాక్షి)**రాబోవు రోజుల్లో సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోకుండా వుండాలంటే సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందని వరంగల్ పోలీస్ కమినషర్ ఎన్.శ్వేత,ఐపిఎస్ సూచించారు. సురక్షా కా తిరంగా కార్యక్రమములో భాగంగా సెంట్రల్ పోలీసుల అధ్వర్యంలో బాల సముద్రంలోని కాళోజీ కళా క్షేత్రంలో సైబర్ నేరాలపై ప్రభుత్వ పాఠాశాల ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోన్న ఈ కార్యక్రమములో సైబర్ విభాగం అధికారులు ముందుగా సైబర్ నేరగాళ్ళు నేరాలు పాల్పడే తీరుతో ఏవిధంగా అప్రమత్తంగా వుండాలని వివరించడంతో పాటు పోలీస్ జాగృతి కళాబృందం సభ్యులు సంస్కృతి కార్యక్రమాల ద్వారా సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్నో సైబర్ నేరగాళ్ళు నేరాలకు పాల్పడుతూ ప్రజల సొమ్మును దొచుకుంటున్నారు. ఇలాంటి సంఘటలు వింటున్న, ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన వున్న కూడా ప్రజలు సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసాలకు గురౌవుతున్నారు. ఇందుకు ప్రధాన కారణంలో ప్రజల్లో వున్న అత్యాశ కారణంతో పాటు, భయం, అత్యవసరం లాంటి కారణాల కారణంగా సైబర్ మోసాల బారీన పడుతున్నామని, సెల్‌ఫోన్ వినియోగం ద్వారా కొద్ది మనలో ప్రశాంత తగ్గిందని. ముఖ్యంగా సెల్ ఫోన్ల వినియోగం సమయంలో అప్రమత్తంగా వుండాలని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లు,




ఫోటోలపై క్లిక్ చేయడం చాలా ప్రమాదమని, తమ సెల్‌ఫోన్ ఏ వ్యక్తుల అధీనంలోకి వెళ్తుతుందో తెలియదని. ప్రతి సెల్‌ఫోన్ వినియోగదారుడు తప్పని సరిగా ప్రవైయిట్ సెట్టింగ్‌ల్లో మార్పు చేసు కోవడం శ్రేయస్సుకరమని. అలాగే పిల్లలకు ప్రవైయిట్ లైఫ్, పబ్లిక్ లైఫ్‌ల పట్ల అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ఎంతో మంది తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఫోటోలను సమా చారాన్ని సోషల్ మీడియాల ద్వారా పంచుకోవ డంతో ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని. ఆన్‌లైన్ ద్వారా చేసే కొనుగోలు సమయంలో ప్రతి ఒక్కర అప్రమత్తతో పాటు, అవగాహన కలిగి వుండాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.అనంతరం ఉపాధ్యాయుల చేత పోలీస్ అధికారులు సైబర్ నేరాలపై పట్ల అప్రమత్తంగా వుంటామంటూ ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ రూపోందించిన పోస్టర్లను పోలీస్ కమిషనర్ అవిష్కరించారు.ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దారా కవిత, విద్యాశాఖ సి.యం.ఓ సుమ, హన్మకొండ, సైబర్ క్రైమ్, ఎస్.బి ఎసిపిలు నర్సింహారావు, వెంకటరమణ, జాన్ నర్సింహులు, ఇన్స్‌స్పెక్టర్లు రజింత్, శివకుమార్, రవికుమార్,అశోక్, ప్రవీణ్ కుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ పారిశుద్ధ్య సేవల బలోపేతానికి కేంద్ర బృందం అధ్యయనం

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు ప్రతినిధి,ఆగస్టు 05(జనంసాక్షి).**గ్రామీణ పారిశుద్ధ్య సేవల బలోపేతానికి కేంద్ర బృందం ములుగు జిల్లా లోని చల్వాయి, మేడారం గ్రామాలలో రెండు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కింద గ్రామీణ పారిశుద్ధ్య ఆస్తులు, సేవల నిర్వహణకు భవిష్యత్తులో అవసరమయ్యే నిధుల అంచనపై అధ్యయనం నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ బృందం, యూనిసెఫ్ ప్రతినిధులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ఇటువంటి అధ్యయనాలు దోహదపడతాయని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధ్యయన నివేదికను సమర్పించాలని బృందాన్ని కోరారు. సంబంధిత శాఖల సమన్వయంతో అధ్యయన బృందానికి అవసరమైన సహకారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ సహకారంతో ఈ అధ్యయనం నిర్వహించబడుతోంది. గ్రామీణ పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల నిర్వహణ, నిర్వహణ వ్యయాలు, భవిష్యత్ నిధుల అవసరాలను అంచనా వేయడం ఈ అధ్యయనం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా తెలంగాణ, అసోం, గుజరాత్, ఉత్తరప్రదేశ్,



పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ అధ్యయనం చేపట్టనుండగా, తెలంగాణలో ములుగు, నారాయణపేట జిల్లాలను ఎంపిక చేశారు. ములుగు జిల్లాలో చల్వాయి, మేడారం గ్రామ పంచాయతీలను అధ్యయనం కోసం గుర్తించినట్లు తెలిపారు.ఆగస్టు 5, 6 తేదీల్లో రెండు రోజుల పాటు కేంద్ర బృందం జిల్లాలో పర్యటించి గ్రామీణ పారిశుద్ధ్య సేవలు, మౌలిక సదుపాయాల నిర్వహణపై క్షేత్రస్థాయిలో అధ్యయనం నిర్వహించనుంది.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్‌రావు, కేంద్ర ఐఈజీ బృంద సభ్యులు డాక్టర్ నితీష్ ఖన్నా, అనుకేత్, యూనిసెఫ్ రాష్ట్ర సమన్వయకర్త శ్రీహరి నక్క, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి. రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, ఏడీపీ ఎం వెంకటనారాయణ, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్లు మైమున్నిస్సా, షర్పున్నిస్సా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఎస్పీ శుభాకాంక్షలు

### నిజాయితీగా పారదర్శకంగా పనిచేయాలని ఎస్పీ పిలుపు

**ములుగు,ఆగస్టు05(జనం సాక్షి):**–జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులు ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్నాథ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ట్రెజరర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సభ్యులను ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అనేది కేవలం ఒక సంఘం మాత్రమే కాకుండా,పోలీసు అధికారుల సంక్షేమం, పరస్పర సహకారం, వృత్తిపరమైన అభివృద్ధి, సేవా నిబద్ధతను మరింత బలోపేతం చేసే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.పోలీస్ సిబ్బంది, అధికారులు ఎదుర్కొనే సమస్యలను బాధ్యతాయుతంగా గుర్తించి,వాటి పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా అసోసియేషన్ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని, పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామని తెలిపారు. జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం..అధ్యక్షుడు గా గడ్డం క్రాంతి కుమార్ (కానిస్టేబుల్)ఉపాధ్యక్షులు తాజుద్దీన్ (ఎస్ఐ ఆఫ్



పోలీస్),కృష్ణ ప్రసాద్ (ఎస్ఐ) కార్యదర్శి దారం సురేష్ కుమార్ (ఇన్‌స్పెక్టర్),జాయింట్ సెక్రటరీ పసుపులేటి నరేష్ (హెడ్ కానిస్టేబుల్),ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్ (హెడ్ కానిస్టేబుల్), ట్రెజరర్ సర్వేశ్వర్ రావు (కానిస్టేబుల్),యూనిట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు..అనిల్ కుమార్ (కానిస్టేబుల్),రాజీవ్ (కానిస్టేబుల్),స్వప్న యాదవ్ (కానిస్టేబుల్),శోభన్ (కానిస్టేబుల్),తిరుపతి (హెడ్ కానిస్టేబుల్),శంకర్ (కానిస్టేబుల్)ఈ కార్యక్రమంలో సీఐ దారం సురేష్,ఎస్సై కృష్ణ ప్రసాద్,ఎస్సై తాజుద్దీన్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గడ్డం క్రాంతి,ఉపాధ్యక్షులు,కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి లక్ష్మణరావు పరామర్శ



**వెంకటాపూర్(రామప్ప ),ఆగస్టు05(జనం సాక్షి):**–వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామానికి చెందిన వార్డు మెంబర్ కనకం సంపత్ కుమార్తె తేజశ్రీ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా,బుధవారం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన తేజశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చడంతోపాటు వారికి ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్, మల్క రమేష్,లింగాల రమణారెడ్డి,గై అశోక్, అబ్బ గోపాల్ రెడ్డి,తాటి కృష్ణ,భూక్య జంపన్న, కొమరం దనలక్ష్మి, ఎండి వలి బాబా,తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్ గౌడ్,జంగాలపల్లి సర్పంచ్ ముడతనపల్లి మోహన్, నర్ర భద్రయ్య,పోరిక అర్జు నాయక్ పోశాల వీరమల్లు,సంపత్ రెడ్డి, జనగాం రవి,ఎర్రబెల్లి గోపాలరావు,పిన్నింటి మధుసూదన్ రెడ్డి,గుండ్ల రమేష్,అజ్మీర సాదరులాల్,దుర్గం రమణయ్య, కోయిల మహేష్, రమేష్, కర్ర రవీందర్,లకావత్ నరసింహ నాయక్, అజ్మీర సురేష్, మాలోత్ గాంధీ,తాడూరి రఘు,యలవర్తి శ్రీనివాసరావు,వావిలాల పోచయ్య,గుడిసేవ నాగేశ్వరరావు,గండేపల్లి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి గురుకులంలో ఘనంగా స్ఫూర్తి కార్యక్రమం

**పర్వతగిరి, ఆగస్టు 5: (జనం సాక్షి)**టీజీఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్ బాలికల జూనియర్ కళాశాల, పర్వతగిరిలో విద్యార్థినుల విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసం, జీవిత నైపుణ్యాల పెంపు లక్ష్యంగా స్ఫూర్తి" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా హాజరైన జిల్లా సహకార అధికారి ఎం. నీరజ విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యతో పాటు జీవిత నైపుణ్యాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థిని సమయపాలన, పట్టుదల, కృషితో ముందుకు సాగాలని ప్రేరణాత్మక సందేశం అందించారు.అనంతరం జిల్లా సహకార అధికారి ఎం. నీరజ కళాశాలలోని మెస్, డార్మిటరీలు, తరగతి గదులు మరియు ఇతర వసతులను పరిశీలించారు. కళాశాలలో నెలకొన్న పరిశుభ్రత, క్రమశిక్షణ, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గురుకుల విద్యార్థినులు విద్యతో పాటు అన్ని రంగాల్లో మంచి పురోగతి సాధిస్తున్నారని ప్రశంసిస్తూ, కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం కృషిని అభినందించారు.ఈ కార్యక్రమాన్ని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.ఎల్. జ్యోత్స్న, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కె. ప్రవల్లిక, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ స్వాతి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు ప్రోత్సాహం అందించారు.

## ఉన్నత భవిష్యత్తుకు క్రమశిక్షణే మార్గం

### గూడూరు సిఐ వినయ్ కుమార్



**కొత్తగూడ ఆగస్టు 5 జనంసాక్షి** :విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, సమయపాలనే విజయానికి మూలస్తంభాలని గూడూరు సీఐ అన్నారు.పొగుళ్లపల్లి ఏకలవ్య మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు క్రమశిక్షణ, కెరీర్ మార్గదర్శకత్వం, సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్పరిణామాలపై ఆయన అవగాహన కల్పించారు.విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో శ్రమిస్తూ చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలు, పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. బాల్య వివాహాలు, డ్రగ్స్ వంటి చట్టవ్యతిరేక పనులపై పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజ్ కుమార్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో గ్రామంలోని సమస్యలపై గళం విప్పిన సర్పంచులు



**మల్హర్,ఆగస్టు05(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచెర్ల లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రత్యేక అధికారి జాడి బాపూరావు అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు హాజరై వారి గ్రామాల సమస్యలపై సమావేశానికి వచ్చిన ప్రభుత్వ అధికారులకు విన్నవించారు.రుద్రారం సర్పంచ్, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ మాట్లాడుతూ కొయ్యూరు గ్రామంలో 20 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ మండలంలో అతిపెద్ద గ్రామపంచాయతీ అయినా తాడిచెర్లకు సి ఎస్ ఆర్ నిధులు అధిక సంఖ్యలో కేటాయించాలని అధికారులను కోరారు. మంథని టు కొయ్యూరు బస్సులు వయా ఖమ్మం పెళ్లి కొయ్యూరు వరకు బస్సు నడపాలని డిపో మేనేజర్ ను కోరారు. మంథని డిపో మేనేజర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి తీర్మానం పంపిస్తే కొయ్యూరు వరకు బస్ ను నడిపిస్తామని అన్నారు. అన్ని గ్రామాలలో ప్రజలు గెజిటెడ్ ఆఫీసర్ గురించి ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. మండల విద్యాధికారి మండలంలోని గెజిటెడ్ ఆఫీసర్స్ కల్యాణ లక్ష్మికి గాని ఉద్యోగ అవసర నిమిత్తము గాని ఒరిజినల్ సర్టిఫికెట్స్ చూసి సంతకం చేయాలని సూచించారు. సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు అన్ని ఎరువులు అందుబాటులో ఉంచడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. మండల డిప్యూటీ ఎమ్మార్వో మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు ఎలాంటి జాప్యం లేకుండా అందిస్తామని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు ఎలాంటి దరఖాస్తు అయిన ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టుకుంటే సమస్య తొందరగా పరిష్కారం అవుతుందని రైతులకు సూచించారు. రైతులు పలు ఫెర్టిలైజర్ షాపులలో డీఏపీ అధిక సంఖ్యలో అధిక ధరకు అమ్ముచున్నారని అన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్రీజ మాట్లాడుతూ అధిక ధరలు అమ్ముతున్న ఫెర్టిలైజర్ షాపులపై రైతులు కంప్లైంట్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపి డి ఓ క్రాంతి కుమార్, ఇంచార్జి ఎంపిఓ మల్లికార్జున్ రెడ్డి, వైద్యాధికారి వినయ్ భాస్కర్, ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, చిన్నతూండ్ల,సర్పంచ్ గడ్డం క్రాంతి,పెద్ద తూండ్ల సర్పంచ్ బండారి నర్సింగం, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, అన్ని గ్రామాల సర్పంచులు, అటవీశాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన హెచ్ఎం లచ్చయ్యకు సన్మానం



**కాసిపేట, ఆగస్టు 5 ( జనం సాక్షి )** కాసిపేట మండలంలోని లంబాడితండా (ఎస్) జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెన్నెల లచ్చయ్య పదవీ విరమణ పొందిన సందర్భంగా బుధవారం పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, లచ్చయ్య తన సుదీర్ఘ ఉపాధ్యాయ సేవల ద్వారా ఎందరో విద్యార్థులకు విద్యాబోధన చేసి, పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలు విద్యార్థులకు, సహచర ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు చిందం చిన్నయ్య, తణుకు నాగేశ్వర్ రావు, వడ్డీ శంకర్ రావు, శ్రీమన్నారాయణ మూర్తి, స్వప్న, భాగవతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శిశువుకు తల్లి పాలే శ్రీరామరక్ష



**మహాదేవపూర్: ఆగస్టు 5 (జనంసాక్షి):** తల్లిపాలే శిశువుకు శ్రీరామరక్ష అని సూపర్వైజర్ రమాదేవి అన్నారు. ఐసిడిఎస్ మహాదేవపూర్ ప్రాజెక్ట్ అధికారిని సిడిపిఓ హైపర్ ఆదికా ఆధ్వర్యంలో బెగులూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ రమాదేవి తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల రాజన్న, సూపర్వైజర్ రమాదేవి, మాట్లాడుతూ. శిశువు పుట్టిన మొదటి గంటలోపే తల్లి పాలు పట్టించడం అత్యంత ముఖ్యమని పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు పాలు శిశువుకు తొలి టీకాలా పనిచేసే అనుబ నిరోధక శక్తి ని పెంచుతా యని మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అనంతరం పిల్లలకు అన్న ప్రసన్న అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హక్కుల రాజయ్య పంచాయతీ కార్యదర్శి దామోదర్ రెడ్డి ,అంగన్వాడి టీచర్ సరస్వతీ, సుజాత, నాగలక్ష్మి, హెల్పర్ రాజేశ్వరి, సమ్మక్క, సరిత ఆశా యశోద గర్భిణీలు ,బాలింతలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# పంట కుంటల ఏర్పాటుతో జల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

- నిర్దేశిత లక్ష్యాన్ని తప్పకుండా సాధించాలి
- జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి



**హనుమకొండ, ప్రతినిధి ఆగస్టు 5 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'జలసిరి' కార్యక్రమంలో భాగంగా పంట కుంటల (ఫామ్ పాండ్స్) ఏర్పాటులో నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పకుండా సాధించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శేషాద్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎంపీడీవోలు, ఎంపీఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జలసిరి గ్రామ అభివృద్ధి ప్రణాళిక అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పంట కుంటల ఏర్పాటు వల్ల వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, సాగునీటి లభ్యత వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఈ అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పంట కుంటల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటికే పంట కుంటలు ఏర్పాటు చేసి ప్రయోజనాలు పొందుతున్న ప్రాంతాలకు రైతులను తీసుకెళ్లి ప్రత్యక్షంగా వాటి ఉపయోగాలను వివరించాలని అధికారులకు సూచించారు. దీనివల్ల రైతుల్లో అవగాహన పెరిగి పంట కుంటల ఏర్పాటుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు.గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో అన్ని అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం సాధించి, గ్రామ సభల ద్వారా త్వరితగతిన సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాస్త్రీయ ప్రణాళికతో గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే గ్రామీణాభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావాన్ని అధిగమించేందుకు జల సంరక్షణ చర్యలు అత్యంత అవసరమని అన్నారు. పంట కుంటలు, ఊర కుంటలు, ఇంకుడు గుంతలు వంటి నీటి సంరక్షణ నిర్మాణాలను విస్తృతంగా ఏర్పాటు చేయడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకొని భవిష్యత్ అవసరాలకు వినియోగించుకోవచ్చని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఎల్. రమాకాంత్, ఎంపీడీవోలు, ఎంపీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు అనేది సంబరాలకే కాదు సేవకు కూడా ఒక అవకాశం



**తాండూర్, ఆగస్టు 05(జనం సాక్షి )** మంచిర్యాల జిల్లా:తాండూర్ మండలంలో 95–96 ఎస్ఎస్సి బ్యాచ్ వాళ్ళ మిత్రుడు సురభి శరత్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో కేజీబీవీ పాఠశాలలో ఎస్ ఎస్ సి విద్యార్థినిలకు ప్యాడ్ పెన్స్ మరియు స్వీట్స్ అందజేయడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిచయాలు చేసే జ్ఞాపకాలు ఎన్నో, జ్ఞాపకాలు మిగిలిచే గుర్తులుఎన్నో, మా ఈ చిన్ని జీవతంలో ఎన్ని పరిచయాలు ఉన్నా, కలకాలం ఉండే తియ్యని స్నేహం నీది, అలాంటి మా ప్రియ నేస్తానికి మా ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో 95–96 బ్యాచ్ మెంట్స్, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా. పెద్దబోయిన శంకర్, ఎక్స్ ఎంపీపీ మాస సరిత వెంకటస్వామి, అడ్వకేట్ మద్దిబోయిన శ్రీనివాస్, ఎక్స్ కో ఆప్షన్ సభ్యుడు,రెహమాతుల్లా ఖాన్, డా. జయచందర్,ఆవుల శ్రీనివాస్,రెవెల్లి శ్రీనివాస్, బండి మారుతీ, లెంకతి మహేష్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.40 లక్షల ప్రమాద బీమా చెక్ అందజేత

## సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** కేటీకే ఓసీ–2 ప్రాజెక్టులోని ఎస్వీఈసీ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుడు నెల్లూరు జిల్లాకు చెందిన సప్పిడి శ్రీహరి ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి సింగరేణి సంస్థ, పంజాబ్ నేషనల్ బ్యాంకు కలిపి 40 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్ అందజేశారు. సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, పంజాబ్ నేషనల్ బ్యాంకు భూపాలపల్లి శాఖ మేనేజర్ గుగులోత్ కళ్యాణ్ కలిసి మృతుడి భార్య ప్రవంతి, పిల్లలు ఉషశ్రీ, మహేష్లకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు సింగరేణి సంస్థ వివిధ బ్యాంకులతో ప్రమాద బీమా ఒప్పందం చేసుకుందని తెలిపారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఉద్యోగులందరూ ఒప్పందం చేసుకున్న బ్యాంకుల్లో ఖాతాలు ఉంచేలా చర్యలు తీసుకున్నామని, దీనివల్ల ప్రమాద సమయంలో కుటుంబాలను ఆదుకోవడానికి అవకాశం ఉందన్నారు. సింగరేణి చూపిన చొరవకు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటీకే ఓసీ–2 ప్రాజెక్ట్ అధికారి శ్యామ్ సుందర్, ఎస్వీఈసీ ప్రాజెక్ట్ మేనేజర్ మహ్మద్ అలీ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదవారికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

### మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి



**పర్వతగిరి ఆగస్టు 5 (జనం సాక్షి)**పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామం నందు ఇటీవల అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన లికొంగ వీరలక్ష్మి కి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు కాగా ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు ఆదేశఅనుసరం స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాలు, విద్య, వైద్యం మరియు వివిధ సంక్షేమ పథకాలు అన్ని తెలంగాణ ప్రజలందరికీ అందే విధంగా పనిచేస్తుందన్నారు ముఖ్యంగా మన నాయకుడు ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు నియోజకవర్గంలో ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా, పార్టీలకు అతీతంగా, రాజకీయ విభేదం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ అందరిని సమానంగా భావిస్తూ ప్రతి ఒక్కరికి కష్ట సుఖాలలో పాలు పంచుకుంటున్నారని అన్నారు ఈ సందర్భంగా వడ్లకొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు చెక్కుల పంపిని కార్యక్రమానికీ విచ్చేసినా మండల అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి ని మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమితులైన పర్వతగిరి మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపార ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు అత్తి కుమారస్వామి, గ్రామ ఉప సర్పంచ్ బాల్లె రాజు గౌడ్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నరుకుడు రవీందర్, సినియార్ జుట్టుకొండ రమేష్వార్డు సభ్యులు ఎం.డి. యాకుబ్ పాషా, బైరి రాజేష్, పల్లె ఎల్లయ్య, అల్లు,నూరి సాయిలు రావుల భీక్షాపతి, జుట్టుకొండ రాజు, పట్టపురం దేవేందర్, కన్నె రవి, కోయల కుమార్. మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను నిష్పాక్షికంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి,ఆగస్టు05(జనం సాక్షి):**-భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ములుగు నియోజకవర్గంలో ప్రస్తుతం 303 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.వీటిలో రెండు పోలింగ్ కేంద్రాలను స్థల మార్పు చేయనున్నట్లు, నాలుగు పోలింగ్ కేంద్రాల పేర్లను మార్చనున్నట్లు, మరో ఐదు నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో నియోజకవర్గంలో మొత్తం 308 పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు.ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఓటర్ల సంఖ్య, అందుబాటులో లేని ఓటర్ల వివరాలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు పూర్తి సమాచారం అందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఎస్ఐఆర్--2026 ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ నుంచి కూడా ఎలాంటి అభ్యంతరాలు అందలేదని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి దశను నిబంధనలకు అనుగుణంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, సలహాలను ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని,ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీఓ కె. కృష్ణవేణి,ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పారిశుద్ధ్య సేవల బలోపేతానికి కేంద్ర బృందం అధ్యయనం

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు,ప్రతినిధి,ఆగస్టు05(జనంసాక్షి):**-గ్రామీణ పారిశుద్ధ్య సేవల బలోపేతానికి కేంద్ర బృందం ములుగు జిల్లా లోని చల్వాయి, మేడారం గ్రామాలలో రెండు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కింద గ్రామీణ పారిశుద్ధ్య ఆస్తులు,సేవల నిర్వహణకు భవిష్యత్తులో అవసరమయ్యే నిధుల అంచనపై అధ్యయనం నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ బృందం, యూనిసెఫ్ ప్రతినిధులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ఇటువంటి అధ్యయనాలు దోహదపడతాయని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధ్యయన నివేదికను సమర్పించాలని బృందాన్ని కోరారు. సంబంధిత శాఖల సమన్వయంతో అధ్యయన బృందానికి అవసరమైన సహకారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ సహకారంతో ఈ అధ్యయనం నిర్వహించబడుతోంది.గ్రామీణ పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల నిర్వహణ, నిర్వహణ వ్యయాలు, భవిష్యత్ నిధుల అవసరాలను అంచనా వేయడం ఈ అధ్యయనం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా తెలంగాణ, అసోం, గుజరాత్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ అధ్యయనం చేపట్టనుండగా,తెలంగాణలో ములుగు, నారాయణపేట జిల్లాలను ఎంపిక చేశారు. ములుగు జిల్లాలో చల్వాయి, మేడారం గ్రామ పంచాయతీలను అధ్యయనం కోసం గుర్తించినట్లు తెలిపారు.ఆగస్టు 5,6 తేదీల్లో రెండు రోజుల పాటు కేంద్ర బృందం జిల్లాలో పర్యటించి గ్రామీణ పారిశుద్ధ్య సేవలు, మౌలిక సదుపాయాల నిర్వహణపై క్షేత్రస్థాయిలో అధ్యయనం నిర్వహించనుంది.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్‌రావు,కేంద్ర ఐఈజీ బృంద సభ్యులు డాక్టర్ నితీష్ ఖన్నా, అనుకేత్,యూనిసెఫ్ రాష్ట్ర సమన్వయకర్త శ్రీహరి నక్క,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి.రవీందర్,జిల్లా పంచాయతీ అధికారి కె.వెంకయ్య,ఏడీపీ ఎం.వెంకటనారాయణ,స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్లు మైమున్నిస్సా, షర్పున్నిస్సా తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**మంగపేట, ఆగస్టు 05 (జనంసాక్షి)**మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన కొగిలా ముత్తయ్య ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యువ నాయకులు, రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా దశదిన కర్మ నిమిత్తం ఆ కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారికీ మనోధైర్యం కల్పించారు.అనంతరం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మంచాల నాగేంద్ర బాబు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ మాజీ అధ్యక్షుడు గుమ్ముల వీరస్వామి, మండల నాయకులు కొమరం చంటి, మాటూరి ఏడుకొండలు, సుధీర్, పుల్లారావు, సంతోష్, ఇందారపు రమేష్, మహేష్, బన్ను, బట్టా వీరాస్వామి, నవీన్, వంశీ, రాకేష్, సంపత్, నరేష్, సాంబయ్య, గుండారపు రమేష్, శ్రీను, లక్ష్మయ్య, సాంబయ్య, ప్రశాంత్, కిరణ్, మధు, రామకృష్ణ, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చిట్యాల, ఆగస్టు 05( జనం సాక్షి):**బుధవారం చిట్యాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ, ఆరోగ్య శాఖ,పశు సంవర్ధక శాఖ, మిషన్ భగీరథ,ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్,విద్య, విద్యుత్, మహిళా శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ తదితర శాఖలకు సంబంధించిన అంశాలపై అధికారులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించారు.సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా,వాటిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ముఖ్యంగా విద్య, వైద్యం వంటి కీలక అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు చేపట్టాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలే లక్ష్యంగా ప్రతి శాఖ అధికారి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి , సంబంధిత అధికారులు, ఎమ్మార్వో వసంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య, కైలాపూర్ సర్పంచ్ కొడారి ఓదెలు, ఏ ఆర్ పల్లి సర్పంచ్ కొడారి అశోక్ , తదితర సర్పంచులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం



**మంగపేట ఆగస్టు 05(జనంసాక్షి)**మండలంలోని బుక్షంపేట గ్రామానికి చెందిన ఎర్ర లక్ష్మి ఇటీవల అనారోగ్య సమస్యతో మృత్యువాతకు గురైంది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు బుధవారం మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ తరపున 15000 వేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బూర్గుల వెంకటమల్లు, ప్రధాన కార్యదర్శి మండల ఉప్పలయ్య, మాజీ అధ్యక్షుడు కొట్టె చెన్నయ్య, యూత్ నాయకులు మండల రమేష్, అన్వర్ అలీ, నాగుల సతీష్, పగిడిపెల్లి సూరి, చీమల సమ్మయ్య, మద్దెల ఎల్లయ్య, కొత్తపల్లి సారయ్య, నాగుల యాకయ్య, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి సర్పంచ్ పదవి.. కొడుకు పెత్తనం..!

- గుండెంగా గ్రామపంచాయతీలో అధికార దుర్వినియోగం ఆరోపణలు.
- సర్పంచ్ సంతకాలు ఫోర్జరీ చేసి చెక్కులు,తీర్మానాలపై సంతకాలు చేశాడని ఆరోపణలు.
- కలెక్టర్‌కు గ్రామస్తుల ఫిర్యాదు,సర్పంచ్ పదవి రద్దు చేయాలని,చర్యలు తీసుకోవాలని డిమాండ్.




**గూడూరు,ఆగస్టు05(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగా గ్రామపంచాయతీలో అధికార దుర్వినియోగం జరిగిందంటూ బుధవారం గ్రామస్తులు,వార్డు సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ బోడ రాజి,కుమారుడు మాజీ ఎంపీటీసీ బోడ కిషన్ అధికారిక హోదా లేకపోయినా గ్రామపంచాయతీ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ సర్పంచ్ అధికారాలను వినియోగిస్తున్నాడని ఆరోపించారు.గ్రామస్తుల ఆరోపణల ప్రకారం, గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమాచారం ఇవ్వకుండా పంచాయతీ రికార్డులు,రిజిస్టర్లు తమ ఇంటికి తీసుకెళ్లడంతో పాటు,గ్రామపంచాయతీ చెక్కులు,తీర్మానాలపై సర్పంచ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి సంతకాలు చేస్తున్న సమయంలో వార్డు సభ్యులు,గ్రామస్తులు అడ్డుకొని నిలదీశారు.ఈ ఘటన గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఈ సంఘటనకు నిరసనగా గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్తులు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. "తల్లికి పదవి... కొడుకు పెత్తనమా?", "ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్ పాలన జరగాలే గానీ కుటుంబ పాలన కాదు" అంటూ నినాదాలు చేశారు.సర్పంచ్ అధికారాలను అనధికారికంగా వినియోగించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ వారు చేశారు.అదే సమయంలో తేజావత్ రాంసింగ్ తండా గ్రామపంచాయతీ పర్యటనకు వెళ్తున్న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ వాహనాన్ని గుండెంగా గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తులు ఆపి వినతిపత్రం సమర్పించారు. జరిగిన ఘటనను కలెక్టర్‌కు వివరించి,సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పదవిని రద్దు చేయాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్పందిస్తూ,ఈ ఘటనపై తక్షణమే విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని (డీపీఓ) ఆదేశించినట్లు సమాచారం.విచారణలో వాస్తవాలు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికార వర్గాలు తెలిపినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ,చెక్కుల వినియోగం,తీర్మానాలపై సంతకాల వ్యవహారంలో పారదర్శక విచారణ జరిపి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నేడు మండల పరిషత్ సమీక్ష సమావేశం

### మండల అభివృద్ధి అధికారి ప్రకాష్ రెడ్డి

**మహా ముత్తారం ఆగస్టు 05(జనం సాక్షి)** నేడు మండల పరిషత్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారి ప్రకాష్ రెడ్డి తెలిపారు. బుధవారం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం మండల పరిషత్ సమీక్ష సమావేశాన్ని గురువారం 6-8-2026 ఉదయం 11 గంటలకు ప్రారంభం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ముందస్తు మూడు రోజుల ముందు పలు శాఖ అధికారులకు సమావేశం నోటీస్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. సంబంధిత శాఖ అధికారులు ఈ సమావేశానికి సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# 50 ఏళ్ల నిరీక్షణకు తెర

### కలెక్టర్ ప్రత్యేక చొరవతో రైతుకు 4 ఎకరాల భూమి కేటాయింపు



**మావల ఆగస్ట్ 06 ( జనం సాక్షి):** ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూమికి హక్కు పత్రాలు లేక ఇబ్బంది పడుతున్న రైతు కుటుంబానికి ఎట్టకేలకు న్యాయం జరిగింది. మేడిగూడకు చెందిన భావనే పార్వతీబాయికి సాత్నాల మండల పరిధిలోని మాంగుర్ల శివారులోని 35 సర్వే నంబరులో పట్టా ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో స్వాధీనం చూపలేదు. ఈ విషయాన్ని అధికారులు జిల్లా కలెక్టర్ రాజర్షిషా దృష్టికి తీసుకెళ్లడంతో సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవాలను పరిశీలించిన, అనంతరం పాత 35 సర్వే నంబరు పట్టాను రద్దు చేసి, ప్రస్తుతం సాగులో ఉన్న 59 సర్వే నంబరులోని 4 ఎకరాల భూమినే అధికారికంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అర్ధ శతాబ్ద కాలం నాటి సమస్య పరిష్కారం కావడంతో సదరు రైతు కుటుంబం బుధవారం కలెక్టర్ ను తన క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సాత్నాల మండల తహసీల్దార్ రామారావు, లబ్ధిదారు కుమారుడు భావనే దత్తు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సిహెచ్. మదార్ గౌడ్
- ప్రభుత్వ జూనియర్ కళాశాల, నెల్లికుదురులో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



**తొర్రూరు/నెల్లికుదురు, ఆగస్టు 5(జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సిహెచ్. మదార్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాల, నెల్లికుదురును సందర్శించి విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందజేస్తున్న ఉచిత నోట్‌బుక్స్‌ను ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ విద్యా సామగ్రిని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. నాణ్యమైన విద్యకు ప్రభుత్వ కళాశాలలే సరైన వేదికని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మెరుగైన బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కాలర్‌షిప్‌లు, ఇతర సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం కళాశాలలోని మౌలిక వసతులను పరిశీలించి, చేపట్టిన మైనర్ రిపేర్ పనులకు సంబంధించిన వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ కె. వీరస్వామిని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. వీరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు అందిస్తున్న నోట్‌బుక్స్ వారి విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వీబీజీ-ఆర్ఏఎంజీ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలి



**మల్హర్,ఆగస్టు 05 (జనంసాక్షి)** తమకు న్యాయమైన పే స్కేల్ సాధించడమే ఏకైక లక్ష్యంగా మల్హర్ రావు మండల కేంద్రంలో వీబీజీ-ఆర్ఏఎంజీ ఉద్యోగులు చేపట్టిన "పెన్ డౌన్ పట్ డౌన్" నిరసన కార్యక్రమం బుధవారం 5వ రోజుకు చేరుకుంది. పే స్కేల్ అమలు చేసే వరకు తమ పోరాటం ఆపేది లేదని ఉద్యోగులు స్పష్టం చేశారు.ఐదు రోజులుగా విధులు బహిష్కరించి నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమంలో ఏపీఓ గిరి, హరీష్, సీఓ నాగరాజ్, టెక్నికల్ అసిస్టెంట్స్, బట్టు రమేష్, భూక్యా శైలజ, ఇందారపు భవాని తదితర ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు పే స్కేల్ జీవో జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# 3 రోజుల పాటు అభివృద్ధిపై సమీక్ష




**ముధోల్, ఆగస్టు 05(జనం సాక్షి)** గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం ఇచ్చేందుకు వరుసగా మూడు రోజుల పాటు మండల స్థాయి ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యే పటేల్ ముఖ్య అతిథిగా హాజరై, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమగ్రంగా సమీక్షించారు. భైంసా, ముధోల్, తానూర్, లోకేశ్వరం, కుభీర్, బాసర, కుంటాల మండలాల్లో జరిగిన ఈ సమావేశాల్లో ఎమ్మెల్యే పటేల్ కీలక సూచనలు చేశారు.

**సమావేశంలో ప్రధాన అంశాలు:**

1. గ్రామ అభివృద్ధి: ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి లైట్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. 2. సర్పంచ్‌లకు సూచనలు: ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చూడాలని సర్పంచ్‌లకు సూచించారు. 3. అధికారులకు ఆదేశాలు: పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. 4. వర్షాకాల సన్నద్ధత: దోమల నివారణ, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పారిశుధ్య పనులను ముమ్మరం చేయాలని తెలిపారు.ఈ సమావేశాల ద్వారా గ్రామాల్లోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పటేల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, అధికారులు మరియు సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్కూల్ అంగన్వాడి కేంద్రంలో హెల్త్ స్క్రీనింగ్




**ఆత్మకూరు, ఆగస్టు 5( జనం సాక్షి):** ఆత్మకూరు మండల కేంద్రంలోని నాగయ్య పల్లె గ్రామంలో ఎంపియుపిఎస్ అంగన్వాడీ సెంటర్ నందు హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ చెకప్ కార్యక్రమం నందు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 32 మందికి స్క్రీన్ చేయడం జరిగింది. వారికి జలుబు దగ్గు జ్వరానికి సంబంధించిన మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్ టెక్నిక్, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే టెలి మానస్ కాల్ 14416 మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా "కే . నర్సింగరావు అక్కంపేట పిడిఎమో, సిహెచ్ఓ జునేది హెల్త్ అసిస్టెంట్స్ అనిల్ కుమార్, సాంబయ్య, ఏఎన్ఎం సరిత ఆశా యశోద , స్కూల్ ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రెడ్డి ,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విబిజి రాంజీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 05 ( జనం సాక్షి ) :** విబిజి రాంజీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విబిజి రాంజీ ఉద్యోగుల సంఘం నాయకుడు,ఏపీవో ప్రేమయ్య అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయం ముందు విబిజి రాంజీ ఉద్యోగులు ఐదో రోజు పెన్ డౌన్ , షట్ డౌన్ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీవో ప్రేమయ్య మాట్లాడుతూ ఐదు రోజులుగా పెన్ డౌన్ కార్య క్రమం నిర్వహిస్తు నిరసన కార్యక్రమాలు చేపడు తున్నమని, ఉద్యోగులకు ఆగస్టు 15 లోపు పే స్కేల్ అమలు చేస్తూ తగిన ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. గత మూడు నెలలుగా వేతనాలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఎస్ ఆర్ డి ఎస్ బోర్డు సమావేశంలో ఆమోదించిన అన్ని నిర్ణయాలను తక్షణమే అమలు చేయాలని కోరారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిరసన ప్రదర్శనలు, నల్ల బ్యాడ్జీల ధారణ, వినతి పత్రాల సమర్పణ వంటి దశల వారి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నా రు. ఈనెల 15 వరకు ప్రభుత్వం నుండి సానుకూ ల నిర్ణయం రాకపోతే 16 నుండి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్లు సునీత, జాంబ, కరుణా కర్, పాల్గొనడం జరిగింది.

### పావన గోదావరి పొంగింది

## బాసరలో నిండుకుండలా ప్రవాహం



**బాసర, ఆగస్టు 05(జనం సాక్షి)** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు, బాబ్లీ ప్రాజెక్ట్ నుంచి వదులుతున్న వరద నీటితో బాసర వద్ద గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. బుధవారం నది నిండు కుండలా పొంగి పొర్లుతుండటంతో బోట్లు, పడవలు నిలిపివేయగా, ఘాట్ వద్ద భక్తులకు పలు సూచనలు ఇచ్చారు. పరిస్థితిని సమీక్షించిన తహసీల్దార్ పవన్ చంద్ర ,సీఐ దీపక్ ప్రజలను అప్రమత్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాల వద్దకు వెళ్లవద్దని సూచించారు. “వరద నీటిలోకి దిగవద్దు. సెల్ఫీలు, వీడియోల కోసం నది ఒడ్డుకు వెళ్లి ప్రాణాలతో చెలగాటమాడవద్దు. అత్యవసర సమయంలో వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి” అని వారు విజ్ఞప్తి చేశారు. వాతావరణం అనుకూలించే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

### సీజనల్ వ్యాధులపై యుద్ధం

## బాసర పంచాయతీ స్ప్రే ఆపరేషన్



**బాసర, ఆగస్టు 05(జనం సాక్షి)** వర్షాకాలంలో ప్రబలే దోమలు, సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు బాసర గ్రామ పంచాయతీ ముందస్తు చర్యలు చేపట్టింది. మండల కేంద్రంలోని పలు కాలనీల్లో బుధవారం దోమల నివారణ మందును స్ప్రే చేయించారు. సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్, ఈవో ప్రసాద్ ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేశారు. బజార్ గల్లి, గాదె హనుమాన్, ఎస్సీ కాలనీలతో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఫాగింగ్ నిర్వహించారు. దోమల బెడద తగ్గించడంతో పాటు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ అధికారులు తెలిపారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతలమయంగా శ్మశాన వాటిక దారి

### సీసీ రోడ్డు నిర్మించాలని వార్డు సభ్యులు మంగళి గజేందర్ డిమాండ్

**కుంటాల, ఆగస్టు 05(జనం సాక్షి) :**శ్మశాన వాటికకు వెళ్లే దారి అధ్వానంగా తయారవడంతో స్థానికులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దారి పొడవునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, వర్షపు నీరు నిలిచిపోవడంతో ఆ ప్రాంతం అంతా బురదమయంగా మారింది. కనీసం నడిచి వెళ్లేందుకు కూడా వీలు లేని పరిస్థితి నెలకొంది. అంతిమ



యాత్రల సమయంలో శవాన్ని మోసుకెళ్లడానికి గ్రామస్తులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ సమస్యపై వార్డు సభ్యులు మంగళి గజేందర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా అవసరాలను గుర్తించి, అధికారులు స్పందించి ఇక్కడ వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. తాత్కాలిక మరమ్మతులు కాకుండా, శాశ్వత ప్రాతిపదికన నాణ్యమైన దారిని నిర్మించి స్థానికుల ఇబ్బందులను తొలగించాలని కోరారు.

## డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ మండల నాయకులతో సమీక్ష

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనగాల

**హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 5 (జనం సాక్షి) :** టీపీసీసీ ఆదేశాల మేరకు బూత్, విలేజ్, మండల స్థాయి కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు బుధవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని డీసీసీ కార్యాలయంలో కీలక సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పల్లె శ్రీనివాస్ గౌడ్, టిపిసిసి అధికార ప్రతినిధి, వర్ధన్నపేట ఇంచార్జి కూచన రవళి పాల్గొన్నారు. మరియు హుస్నాబాద్, స్టేషన్ ఘనపూర్, వర్ధన్నపేట, పరకాల, హుజూరాబాద్, భూపాలపల్లి నియోజకవర్గాల పరిధిలోని వివిధ మండలాల (భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, ధర్మసాగర్, వేలేర్, పరకాల టౌన్, పరకాల మండలం, నడికుడ, ఆత్మకూరు, దామెర, కమలాపూర్, శాయంపేట మండలాల) అధ్యక్షులు పోచంపల్లి రాజీ రెడ్డి, ముప్పు శ్రీనివాస్, పెసరు రమేష్, మురావత్ లక్ష్మణ్ నాయక్, ఆర్. అశోక్, ఎన్. మోహన్ గౌడ్ , దుబాసి రాజేందర్, రేవూరి జలెనదార్ రెడ్డి, ఒంటేరు శ్రావన్, కోలపాక చేరాలు, పర్నెం మల్లా రెడ్డి, వాసాల శ్రీనివాస్, దూదిపాల బుచ్చి రెడ్డి డీసీసీ ఇంచార్జ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి అసలైన బలం క్షేత్రస్థాయిలో ఉండే కార్యకర్తలేనని... రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నా, మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను



ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నా ఈ కమిటీల నియామకం అత్యంత కీలకమని అన్నారు. అధిష్టానం మనకు ఇచ్చిన గడువు చాలా తక్కువగా ఉన్నందున, మనమందరం పూర్తి బాధ్యతతో పనిచేసి నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. అన్ని బూత్, విలేజ్ మరియు మండల కమిటీల ఏర్పాటు ప్రక్రియను రాబోయే ఆగస్టు 15వ తేదీ లోపు తప్పకుండా పూర్తి చేయాలని, ఏ మండల కమిటీలోనైనా సరే మొత్తం సభ్యుల సంఖ్య 21 మందికి మించకూడదు. ఇందులో డీసీసీ అధ్యక్షుడి కోటా కింద ప్రతి మండల కమిటీలో కనీసం ఐదుగురు సభ్యులను నామినేట్ చేసే వెసులుబాటు మరియు ఒక ఉపాధ్యక్షుడిని నియమించే అవకాశం ఉంది కాబట్టి, మండల అధ్యక్షులు ఈ విషయంలో నాతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇన్చార్జీలు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## బాసరలో వేడెక్కిన సర్వసభ్య సమావేశం

- ఎమ్మెల్యే ముందే అధికారులను నిలదీసిన ప్రజలు
- విధుల్లో నిర్లక్ష్యం సహించను అధికారులకు ఎమ్మెల్యే పటేల్ గట్టి వార్నింగ్.



**బాసర, ఆగస్టు 05 (జనం సాక్షి)** బాసర ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది. ఎమ్మెల్యే రామారావు పటేల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామస్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఎమ్మెల్యే సమక్షంలోనే నిలదీత

సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వైద్యుల పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రోగులకు సరైన వైద్యం అందడం లేదని, బాసర ఆసుపత్రిలో ఒక్క బాసరకు సంబంధించిన ప్రజలే కాకుండా అమ్మవారికి దర్శనానికి వచ్చిన యాత్రికుల సైతం ఆస్పత్రిలో వస్తే సిబ్బందులు అందుబాటులో ఉంటలేరని ఆరోపిస్తూ, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులపై కూడా రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కాలువలకు సకాలంలో నీరు విడుదల చేయడం లేదని, రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు.

### ఎమ్మెల్యే పటేల్ కీలక సూచనలు.

ప్రజల సమస్యలు విన్న ఎమ్మెల్యే రామారావు పటేల్ అధికారులపై తీవ్రంగా స్పందించారు. “ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మన ప్రధాన బాధ్యత. సేవల్లో రాజకీయాలకు ఏమాత్రం తావు ఇవ్వొద్దు” అని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చూడాలని, ఫైళ్లపై దుమ్ము పేరుకుపోకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. “విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు” అని అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

### ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 05 (జనం సాక్షి)** అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మండల స్తాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలు ఆయా గ్రామాల సర్పంచ్‌లను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అధికారులను వివిధ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల నుండి హాజరైన అధికారులను శాఖల వారీగా సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామాలలో వర్ష కాలంలో ఏర్పడే విద్యుత్, రోడ్లు, వ్యవసాయం, వైద్యం, త్రాగు నీరు తదితర అంశాల పైన సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో జల సిరి ద్వారా ఇంకుడు గుంతలు నిర్మించుకొని గ్రామ అబివృద్ధికి సర్పంచ్ లు అధికారులతో సమన్వయంతో పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ నియామకాల్లో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. వర్ష కాలం సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దేవదాస్, ఎంపీడీఓ రాధా రాథోడ్, తహసిల్దార్ సుజాత, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూషణ్, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి లతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## సీఐ వర్స వినయ్ కుమార్



**గూడూరు,ఆగస్టు05(జనంసాక్షి):** విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సీఐ వర్స వినయ్ కుమార్ తెలిపారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై తెలంగాణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన పెంచేందుకు 'సురక్ష కా తిరంగా-సైబర్ స్వతంత్ర తెలంగాణ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా సీఐ మాట్లాడుతూ ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, నకిలీ ఉద్యోగ మరియు పెట్టుబడి ఆఫర్లు,ఫిషింగ్ లింకులు, క్యూఆర్ కోడ్ మోసాలు, యూపీఐ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులతో తమ ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు,బ్యాంక్ ఖాతా వివరాలు,ఏటీఎం పిన్, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు.అలాగే,సైబర్ భద్రత కోసం బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని, టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను ఎనేబుల్ చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.ఆన్‌లైన్ లావాదేవీలు చేసేటప్పుడు ఆయా లింకులు,వెబ్‌సైట్ల నిజానిజాలను సరిచూసుకోవాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలని కోరారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే,వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి కాల్ చేయాలని,లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని, ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులను బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరులుగా తీర్చిదిద్దడం మరియు సైబర్ సురక్షిత సమాజ నిర్మాణంలో వారిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని అన్నారు.

# స్ఫూర్తి కార్యక్రమంతో విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వర్ధన్నపేట, ఆగస్టు 5 (జనంసాక్షి ):** జిల్లాలో నిర్వహిస్తున్న 'స్ఫూర్తి' కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట గిరిజన బాలికల వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి విద్యార్థినులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు స్ఫూర్తిదాయక సందేశాలు అందిస్తూ విద్య, వ్యక్తిత్వ వికాసం, సామాజిక అవగాహన ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగంలోని నాలుగో స్థంభంగా భావించే జర్నలిజం ప్రాముఖ్యత గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసంపైనా దృష్టి సారించాలని ప్రోత్సహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వసతి గృహంలోని విద్యా, ఆరోగ్య, వసతి, ఆహార నాణ్యతపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. వంట సామాగ్రి నిల్వలను పరిశీలించి, వర్షాకాలంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని వార్డెన్‌కు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్, వారి సమస్యలు, అవసరాలు, చదువుపై ఆసక్తి గురించి ఆప్యాయంగా ముచ్చటించి బాగోగులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్టు కృష్ణమోహన్ మాట్లాడుతూ, విద్యార్థినులు భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాలు ఏర్పరుచుకుని స్వీయ చైతన్యంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు చదివే అలవాటు పెంచుకోవడం ద్వారా సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు నైపుణ్యాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీబీసీడీఓ పుష్పలత, డీటీడీఓ నారాయణరెడ్డి, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి
# మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి

## కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 05(జనంసాక్షి ):** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అంకుశపూర్ లో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం నిర్మించాలంటే మాదకద్రవ్యాల అలవాటుకు దూరంగా ఉండాలని తెలిపారు. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణం మన అందరి బాధ్యత అని తెలిపారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వలన జరిగే నష్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, రాష్ట్రంలో నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా విస్తృత ప్రచారం నిర్వహించేందుకు రాష్ట్ర గవర్నర్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులచే మత్తు పదార్థాల నివారణ పై ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకట్, ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, సిబ్బంది, బ్రహ్మకుమారీలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



**ఖానాపూర్ ఆగస్టు 05 (జనం సాక్షి)** పట్టణంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించారు. బుధవారం పట్టణంలో పర్యటించి బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇచ్చారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన వారిలో మునిసిపల్ కౌన్సిలర్ బొప్పారపు సత్యవతి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆకుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, బిజెపి పట్టణ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీర్తి మనోజ్, కొండవేని రమేష్ లతోపాటు నాయకులు బండి పెల్లి ప్రకాష్ గౌడ్, ఏనుగందుల నారాయణ, కొండ సురేష్, ముప్పారపు రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## కేజ్ వీల్స్ రోడ్లపై నడిపిస్తే కఠిన చర్యలు :ఎస్ఐ సాయికుమార్



**దస్తూరాబాద్, ఆగష్టు 05 (జనంసాక్షి)::** కేజ్ (ఝుస్త్రవ) వీల్స్ రోడ్లపై నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలకు స్థానిక ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లకు అమర్చే కేజ్ (ఝుస్త్రవ) వీల్స్ / ఇనుప లగ్ వీల్స్‌ను ప్రజా రహదారులపై వినియోగించడం పూర్తిగా నిషేధించబడిందని ఆయన అన్నారు. కేజ్ వీల్స్‌తో రహదారులపై ట్రాక్టర్లను నడపడం వల్ల రోడ్లు తీవ్రంగా దెబ్బతినడంతో పాటు ఇతర వాహనదారులకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజా ఆస్తుల పరిరక్షణ మరియు రోడ్డు భద్రత దృష్ట్యా ఇటువంటి వీల్స్‌తో ట్రాక్టర్లను ప్రజా రహదారులపై నడపకూడదని ట్రాక్టర్ యజమానులకు సూచించారు. వ్యవసాయ అవసరాల కోసం కేజ్ వీల్స్‌ను పొలాల్లో మాత్రమే వినియోగించాలని, రహదారులపై ప్రయాణించాల్సిన అవసరం వచ్చినప్పుడు తప్పనిసరిగా సాధారణ రబ్బరు టైర్లను అమర్చుకుని మాత్రమే ట్రాక్టర్లను నడపాలని ఆయన అన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ కేజ్ వీల్స్‌తో ప్రజా రహదారులపై ట్రాక్టర్లను నడిపినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# సదర్మాట్ నీరు విడుదల చేయాలని వినతి



**ఖానాపూర్ ఆగస్టు 05 (జనం సాక్షి)** సదర్మాట్ ఆయకట్టుకు నీటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ మస్కాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఉపతహసిల్దార్ మంజులకు వినతి పత్రం సమర్పించారు. బుధవారం వినతిపత్రం సమర్పించిన సందర్భంగా రైతులు మాట్లాడారు. ఇప్పటికే పంట సాగుకు నీరు అందక ఆలస్యమైందని ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సదర్మాట్ ఆయకట్టు రైతులు ఉన్నారు.

## గ్రామ బాలసభలో విద్యార్థులకు విలువలపై అవగాహన



**నెన్నెల, ఆగస్టు 5 (జనం సాక్షి )** నెన్నెల, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం గ్రామ బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇబ్రహీం మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలు, అభిప్రాయాలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మొబైల్ ఫోన్ మోజుకు దూరంగా ఉండి, మంచి అలవాట్లు, నైతిక విలువలతో చదువులో రాణించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మధుమోహన్, ఉపసర్పంచ్ సంతోష్, గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మడేల్ అయ్యా గుడి కొరకు షెడ్డు నిర్మాణం ప్రారంభం



**తాండూర్, ఆగస్టు 05(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : తాండూర్ పెద్ద చెరువు సమీపమున రజకుల కులదైవమైన మడేల్ అయ్యా గుడి కొరకు షెడ్డు నిర్మాణాన్ని తాండూర్ బిఆర్ఎస్ నాయకులు ఎలుక రామచందర్ చేయించారు. బుధవారం రోజున తాండూర్ రజకుల ఆధ్వర్యంలో గుడి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలుక రామచందర్ మాట్లాడుతూ గతంలో రజకులు తమ గుడి నిర్మాణానికి చేయూతనివ్వాలని కోరగా రేకులు, ఐరన్ పైపులు, సిమెంట్ పోల్స్ ఎనిమిది వేల రూపాయల ఖర్చుతో మడేల్ అయ్యా గుడి నిర్మాణానికి తన వంతు కృషి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బాబు ఖాన్, చింటూ, రాచకొండ శ్రీనివాస్, దాగమ ప్రశాంత్, ఇప్ప రాజమల్లు, కొల్లూరి తిరుపతి, సారయ్య,రజక కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**నెన్నెల, ఆగస్టు 5 (జనం సాక్షి )** నెన్నెల, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నెన్నెల సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం ఇతరులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను తెరవవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మధుమోహన్, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి

### సిటీ స్కాన్, ఎక్స్‌రే సమస్యలపై ఎమ్మెల్యే ఏలేటి ఆగ్రహం



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 5 (జనంసాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన వివిధ వార్డులను పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ఆసుపత్రిలో పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సిటీ స్కాన్ యంత్రం పనిచేయకపోవడం, ఎక్స్‌రే ఫిలింల కొరతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సిటీ స్కాన్ మరమ్మతులు, ఎక్స్‌రే ఫిలింల సరఫరాపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.25 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ భవనం పూర్తయిందని, త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. దీంతో జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌ను ఆదేశించారు. ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులతో బాధ్యతాయుతంగా, ఆప్యాయంగా వ్యవహరించాలని చెప్పారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ గంజి రాజు, కౌన్సిలర్లు జింక సూరి, శ్రీరామోజు నరేష్, ఈశ్వర్, అర్జున్, విఠల్, సూరజ్, సాత్విక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, బీజేపీ నాయకులు జుట్టు దినేష్, జాప ప్రసాద్, కందుల హరీష్, అచ్యుత్ రావు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన



**వరంగల్ మండలం, ఆగస్టు 05 (జనం సాక్షి)** ఐసీఏఆర్--పీవీఎన్ఆర్‌టీవీయూ, కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం లో భాగంగా తిమ్మాపూర్ గ్రామంలో రైతులకు వివిధ వ్యవసాయ సాంకేతిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతులతో కలిసి పొలాలను సందర్శించి పంటల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. అనంతరం రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా విద్యార్థులు రూపొందించిన పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ నమూనాలు, చార్ట్‌లు మరియు వివిధ సాధనాలను డా. అరుణ్ జ్యోతి, సీనియర్ శాస్త్రవేత్త ఛ అధిపతి, కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు, ఇతర శాస్త్రవేత్తలతో కలిసి సందర్శించి పరిశీలించారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలను అభినందిస్తూ, గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకోవడంలో మరియు రైతుల సమస్యలకు పరిష్కార మార్గాలను గుర్తించడంలో ప్రా సాధనాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల కృషిని ప్రశంసించి, మరింత నాణ్యమైన విస్తరణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనిత రంజిత్ మాజీ కార్పొరేటర్, కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ అరుణ జ్యోతి ,డా. విజయ్ భాస్కర్ (పశు పోషణ), డా. అగుర్ల రాజు, శాస్త్రవేత్త (సస్య రక్షణ), డా. జి. గణేష్, శాస్త్రవేత్త (ఆక్వాకల్చర్), డా. జె. సాయి కిరణ్, శాస్త్రవేత్త (పశుసంవర్ధక శాస్త్రం), మరియు ఇతర రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల కోసం ఏఐటీయూసీ సమరశీల పోరాటాలు

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు
- ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా 2వ మహాసభలు



**హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 5 (జనం సాక్షి) :** కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు అన్నారు. బుధవారం హన్మకొండలోని ప్రెస్ క్లబ్ లో హనుమకొండ ఏఐటీయూసీ రెండవ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైనా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన మహాసభకు వేల్పుల సారంగపాణి, నేదనూరి రాజమౌళి లు అధ్యక్షవర్గంగా వ్యవహరించగా ఎస్. బాలరాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశంలో ఏర్పడిన మొట్టమొదటి సంఘం ఏఐటియుసి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల్ని తిప్పికొట్టేందుకు కార్మిక లోకం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. పెట్రోల్, వంట గ్యాస్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై మోయలేని భారం వేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల వల్ల ధనవంతులు చట్టం, మరింత ధనవంతులుగా పేదవారు మరింత పేదవారిగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక లోకం కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని అన్నారు. అనేక ఉద్యమాల ద్వారా కార్మిక చట్టాలను హక్కులను సాధించిన ఏకైక సంఘం ఏఐటీయూసీ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల్ని బానిసలుగా మారుస్తుందని ఆరోపించారు. పని గంటల పెంచి కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడే విధంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు మారుస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాల అవుతున్న నేటికీ రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీవితాలు మారలేదని, కనీస వేతనం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు రూ. 32000 వేల వేతనం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీ.ఎఫ్, ఈ.ఎస్.ఐ అమలు నోచుకోక శ్రమదోపిడికి గురవుతున్నారు. అదేవిదంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలో ప్రభుత్వం విఫలమైందనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఉపాధి హామీ పథకం నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేసిందని ఆరోపించారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మల రామ్మూర్తి, సహాయ కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, ఆటో యూనియన్ నాయకులు దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కర్రె లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, ఇల్లందుల రాములు, గడ్డం లక్ష్మి, కే.మల్లయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నూర సంపత్ పటేల్, రసమల్ల దీనా, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేణ్య తండాలో పోలీసుల కార్డెన్ సెర్చ్

- 38 లీటర్ల గుడుంబా, 800 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం
- అక్రమ వ్యాపారులపై కేసులు నమోదు
- చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదు: సీఐ వినయ్ కుమార్ హెచ్చరిక



**కొత్తగూడ, ఆగస్టు 5 జనంసాక్షి:** అక్రమ నాటుసారా వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ,మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల పరిధిలోని రేణ్య తండా గ్రామంలో పోలీసులు బుధవారం ఉదయం ఆకస్మికంగా విరుచుకుపడ్డారు. జిల్లా ఎస్పీ శబరీష్ సూచన, డీఎస్పీ తిరుపతి రావు ఆదేశాల మేరకు గ్రామంలో పక్కా నిఘాతో భారీ 'కార్డెన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు.గూడూరు సీఐ వినయ్ కుమార్ నేతృత్వంలో కొత్తగూడ, గంగారం ఎస్సైలు రాజ్‌కుమార్, కోటేశ్వరరావులతో పాటు స్పెషల్ పార్టీ, సివిల్, టీజీఎస్‌పి విభాగాలకు చెందిన 40 మంది బలగాలు ఒక్కసారిగా తండాను చుట్టుముట్టాయి. అంగుళమంగుళం జల్లెడ పట్టిన బలగాలు. ఇళ్లలో, శివారు ప్రాంతాల్లో దాచి ఉంచిన 38 లీటర్ల గుడుంబా, 120 కేజీల బెల్లం, 800 లీటర్ల గుడుంబా పానకాన్ని స్వాధీనం చేసుకుని అక్కడిక్కడే ధ్వంసం చేశారు.అక్రమంగా నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న పలువురిపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా సీఐ వినయ్ కుమార్ హెచ్చరిస్తూ.. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, ప్రజల జీవితాలతో చెలగాటమాడే అక్రమ నాటుసారా తయారీదారులను, విక్రేతలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గుడుంబా రహిత సమాజమే లక్ష్యంగా ఇటువంటి ఆకస్మిక దాడులు కొనసాగుతాయని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తండా వాసులు అక్రమ వ్యాపారాలకు దూరంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు.

# గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా అధికారులు పనిచేయాలి

- విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : జిల్లా అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు
- సర్పంచుల గైరాజరుపై అసంతృప్తి. విద్యుత్ శాఖ అధికారులపై సర్పంచుల ఆగ్రహం.



**వెంకటాపూర్( రామప్ప),ఆగస్టు05( జనం సాక్షి):-** గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా అధికారులు,ప్రజా ప్రతినిధులు పనిచేయాలని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు సూచించారు. వెంకటాపూర్ మండల సర్వసభ్య సమావేశం మండల ప్రత్యేక అధికారి సిద్ధార్థ రెడ్డి అధ్యక్షతన బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రజా సమస్యల పరిష్కారానికి మరియు గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి 'మండల సభ' ఒక దిక్సూచిలా,నిజమైన ప్రజా వేదికగా మారాలని ఆయన అధికారులను ఆదేశించారు.మొట్టమొదటి మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని పలు సర్పంచులు గైరాజరు కావడం సరైనది కాదంటూ ఆయన కొంతమేర అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేయాలని స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న మౌలిక వసతుల కొరత,వీధి దీపాలు,తాగునీరు,డ్రైనేజీ సమస్యలతో పాటు ప్రజల నుంచి వస్తున్న వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రాబోయే ఆగస్టు 15 లోపు పూర్తి స్థాయిలో సిద్ధం చేసి నివేదికలు సమర్పించాలని గడువు విధించారు.మండల సభల నిర్వహణపై ఆయన కొన్ని నిర్ణయాలను వెల్లడించారు. ఇక నుంచి ప్రతి 45 రోజులకు ఒకసారి తప్పనిసరిగా మండల సభను నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ సభలకు మండల స్థాయి శాఖాధిపతులు నేరుగా హాజరుకావాలని,తమకు బదులుగా కింది స్థాయి సిబ్బందిని లేదా ప్రతినిధులను పంపితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తెచ్చే సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.గ్రామాల్లో ప్రధానంగా విద్యుత్ సమస్య తలెత్తుతుందని సబ్ స్టేషన్లలో విద్యుత్ సిబ్బంది లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల సర్పంచులు విద్యుత్ అధికారులను నిలదీశారు.అలాగే మిషన్ భగీరథ వాటర్ పూర్తిగా మురికిగా వస్తుందని పైపులైన్ల నిర్వహణ సరిగా లేకపోవడంతో తాగడానికి కూడా నీరు పనిచేయడం లేదని కనీసం స్నానాలు చేయడానికి కూడా ఆ నీరు పనికి రావడం లేదని సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి,జడ్పీ డిప్యూటీ సీఈఓ కృష్ణ ప్రసాద్,జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి,తాసిల్దారు గిరిబాబు,ఎంపీడీవో మూడు రాజు నాయక్,ఐబి డిఈ రవీందర్ రెడ్డి,ఏఓ శైలజ,డాక్టర్ శ్రీకాంత్, ఎంఈఓ ప్రభాకర్, ఏపీఎం దర్మేందర్,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరిమర్శించి ఆర్థికసాయం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం అశోక్



**మహదేవపూర్:ఆగస్టు 5 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు నేతృత్వంలో మహదేవపూర్ మండలంలోని బెగులూర్ గ్రామంలో మృతిచెందిన పలుబాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల్ల బెగులురు గ్రామంలో మృతి చెందిన బొబ్బిలి సమ్మయ్య కుటుంబానికి 5000 వేలు. ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కారు కొములయ్య కుటుంబానికి 10,000 వేలు రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మృతి చెందిన బాధ్యత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కం అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజయ్య. ఉప సర్పంచ్ సల్లూరు సదానందం మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు దోమల రాజేష్ మాజీ సర్పంచ్ కొయ్యల పోచయ్య. మాజీ ఎంపీటీసీ శంకరయ్య. మాజీ ఉపసర్పంచ్ కారు తిరుపతి. కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో ప్రభుత్వ వాటా తగ్గింపును వెంటనే ఉపసంహరించుకోవాలి




**పరకాల, ఆగస్టు 5,(జనం సాక్షి):** అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు ఎల్ఐసిలో ప్రభుత్వ వాటా తగ్గింపును నిరసిస్తూ బుధవారం రోజున వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో డివిజనల్ కార్యాలయం వద్ద లంచ్ అవర్ డిమాన్స్ట్రేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ డివిజన్ అధ్యక్షులు కామ్రేడ్ బి. శ్రీహరి మాట్లాడుతూ, ఇాఖీా ద్వారా ఎల్ఐసిలో ప్రభుత్వ వాటాను మరింత తగ్గించడం ప్రజా రంగాన్ని బలహీనపరిచే చర్య అని అన్నారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎల్ఐసిని బలోపేతం చేయాల్సింది పోయి, ప్రభుత్వ యాజమాన్యాన్ని తగ్గించడం పాలసీదారుల ప్రయోజనాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రతిపాదిత ఇాఖీాను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఎం ప్రభాకర్ మాట్లాడుతూ, ఎల్ఐసి ప్రభుత్వ రంగ స్వరూపాన్ని కాపాడేందుకు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని, పిలుపును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజన్ సంయుక్త కార్యదర్శి కామ్రేడ్ ఎ చంద్రశేఖర్, కోశాధికారి కామ్రేడ్ రేష్మ, ఇాా బేస్ యూనిట్ ప్రెసిడెంట్, కామ్రేడ్ సంధ్యారాణి కార్యదర్శి కామ్రేడ్ జే కుమార్ రాజు మరియు యూనియన్ నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**దస్తురాబాద్, ఆగస్టు 05 (జనంసాక్షి):** పుట్టిన బిడ్డకు తల్లిపాలే మంచిదని డాక్టర్ నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా తల్లులకు తగు సూచనలు చేశారు. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలు మాత్రమే ఇచ్చేలా జాగ్రత్త లు తీసుకోవాలని ఆయన అన్నారు. పిల్లల తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డల ఎదుగుదలతో పాటు మానసిక ఎదుగుదల కూడా ఉంటుందని అంతేకాకుండా బిడ్డలు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తల్లిపాల విశిష్టతను గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లిలో సోలార్ పనులు వేగవంతం చేయాలి

## అధికారులకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశం

**రాయపర్తి,ఆగస్టు 5 (జనంసాక్షి):** మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా పోతిరెడ్డిపల్లి గ్రామంలో చేపడుతున్న సోలార్ రూఫ్‌టాప్ యూనిట్ల ఏర్పాటును వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.బుధవారం గ్రామంలో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించి,లబ్ధిదారుల ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థలను సందర్శించారు.పనుల పురోగతిపై తెలంగాణ రెడ్కో విద్యుత్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.మిగిలిన లబ్ధిదారుల ఇళ్లకు అవసరమైన సామగ్రిని వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చి యూనిట్ల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని సూచించారు.గృహజ్యోతి పథకానికి అర్హులైన కుటుంబాలకు 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.దీని ద్వారా ప్రతి ఇంటికి నెలకు 240--250 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని,అవసరానికి మించి మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.సోలార్ విద్యుత్ వినియోగంతో విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు,సంప్రదాయ ఇంధన వనరుల సంరక్షణకు దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పోతిరెడ్డిపల్లి గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ మోడల్ సోలార్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి,టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ రాజేందర్, తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో శ్రీనివాసు,ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్ యాదవ్, విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది, పోతిరెడ్డిపల్లి,కిష్టాపురం గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.



# గుడిహత్నూర్ ప్రభుత్వ జూనియర్

## కళాశాలలో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం



**గుడిహత్నూర్, ఆగస్టు 5:(జనం సాక్షి )** జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆదిలాబాద్ ఆధ్వర్యంలో గుడిహత్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోక్సో చట్టం--2012పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా యశోద, సోషల్ కౌన్సిలర్ (డీవీ యాక్ట్), సఖి వన్ స్టాప్ సెంటర్ మరియు చైల్డ్‌లైన్ సూపర్వైజర్ శ్రీ సామల వెంకటేష్ విద్యార్థులకు పోక్సో చట్టం, ఆన్‌లైన్ భద్రత, లైంగిక వేధింపులను గుర్తించే విధానం, పిల్లల రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181, అత్యవసర సేవల నంబర్ 112 గురించి వివరించి, అవసరమైన సమయంలో నిర్భయంగా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీ రాజేందర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతే లక్ష్యం.. విద్యాభివృద్ధి ధ్యేయం

### గడ్డి మందు స్ప్రేతో పరిసరాల పరిశుభ్రతకు శ్రీకారం



**కాటారం ఆగస్టు 5 (జనం సాక్షి ):** ప్రజలకు ఏదో చేయాలని తపన సమస్య కనబడితే వెంటనే స్పందించడం కొత్తగా రాజకీయంలోకి వచ్చిన ఉపసర్పంచ్ ఏదో ఒక పని చేస్తూ గ్రామపంచాయతీలో తిరుగుతున్నారు. రోజు ఒక పని చేస్తూ ప్రజాభిమానాన్ని దోచుకుంటున్నారు కాటారం మండలం, రేగులగూడెం: విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రేగులగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పాలరపు వెంకటస్వామి ఆదర్శవంతమైన చర్య చేపట్టారు. గ్రామపంచాయతీ పరిధిలోని గోపాల్పూర్ ప్రాథమిక పాఠశాల మరియు పాత అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కలు, దట్టమైన గడ్డి పెరగడంతో పాములు, తేళ్లు సంచరించే ప్రమాదం ఏర్పడింది. ఈ విషయాన్ని గుర్తించిన ఉపసర్పంచ్ వెంటనే స్పందించి ఆయా ప్రాంతాల్లో గడ్డి మందు స్ప్రే చేయించి పరిసరాలను పరిశుభ్రం చేయించారు.ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో చిన్నారుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ చర్య స్థానికుల్లో ప్రశంసలు అందుకుంటోంది. విద్యార్థులు, చిన్నారులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధుల బాధ్యతాయుత వైఖరికి నిదర్శనంగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు త్వరలోనే ప్రహరీ గోడ నిర్మాణానికి కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సురక్షిత వాతావరణం కోసం చేపట్టిన ఈ కార్యక్రమంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# భూ భారతి పోర్టల్ పై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూమి హక్కుల చట్టం--2025 అమలు నేపథ్యంలో ప్రజలకు పారదర్శక, వేగవంతమైన సేవలు అందించేందుకు సిబ్బంది సమగ్ర అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూ భారతి పోర్టల్ వినియోగంపై రెవెన్యూ జూనియర్ సహాయకులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఎల్ఏ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఈ శిక్షణ కొనసాగుతోందని, ఆగస్టు 7 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టం--2025 ప్రకారం ఆన్‌లైన్ నమోదు, పరిశీలన, పత్రాల పరిశీలనపై సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వారసత్వ మోడ్యూల్ ద్వారా ప్రజలకు వేగంగా సేవలు అందేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజా సేవలకు అంతరాయం లేకుండా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐటి సిబ్బంది ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోందని, శిక్షణకు సీనియర్ సాంకేతిక నిర్వాహకులుగా జీవన్, రమేష్ లను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా సిబ్బంది సామర్థ్యం పెరిగి, భూ సంబంధిత సేవలు మరింత పారదర్శకంగా, వేగంగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ సమావేశంలో సెక్షన్ పర్యవేక్షకులు హరిహర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన సర్పంచ్

### మధ్యాహ్న భోజనం తనిఖీ విద్యార్థులకు దిశా నిర్దేశం



**ఏటూరు నాగారం ఆగస్టు 05 (జనం సాక్షి).** మండల కేంద్రంలోని స్థానిక పాఠశాల సందర్శనలో భాగంగా ఆమె మధ్యాహ్న భోజన వంట గదిని, వంటకు ఉపయోగిస్తున్న సరుకులు, బియ్యం మరియు ఇతర మెటీరియల్‌ను ప్రత్యక్షంగా పరిశీలించారు.విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతిరోజూ పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన, పౌష్టికాహారాన్ని మాత్రమే అందించాలని వంట సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అనంతరం అనంతరం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు పలు విలువైన సూచనలు చేశారు.నాణ్యమైన భోజనం సమకూర్చడం ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా శుచిగా, రుచిగా భోజనం అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.విద్యార్థులందరూ సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు.చిన్న వయస్సులోనే ఎటువంటి చెడు అలవాట్లకు, వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో కూడిన ప్రవర్తనను అలవర్చుకోవాలని సూచించారు.మంచి భవిష్యత్తు సాధన క్రమశిక్షణ, నిరంతర శ్రమతో చదివితే ప్రతి ఒక్కరూ సమాజంలో మంచి గుర్తింపు పొంది, ఉన్నతమైన పొజిషన్లలో స్థిరపడగలరని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో గీతన్నల చైతన్య యాత్ర

### మానుకోట నుండి హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వరకు



**ఏటూరునాగారం ఆగస్టు 05 (జనంసాక్షి).** మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర గీత కార్మిక సంఘం సభ్యుల సమక్షంలో అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించిన గౌడ సంఘం నాయకులు.ఈ పోస్టల్ ఆవిష్కరణలో గౌడ సంఘం అధ్యక్షుడు సప్పిడి రాముడు గౌడ్, ప్రభుత్వం ఎన్నికల ముందు గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం అధికారికంగా ఆగస్టు 18న జరిగే జయంతి ఉత్సవాలను ప్రభుత్వ లాంఛనాలతో జరిపించాలి. ఎన్నికల ప్రణాళికలలో ప్రకటించిన విధంగా, పెన్షన్ 4000 రూపాయలకు చేయాలి. గౌడ సంఘ సభ్యులు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి కిందపడితే ఎక్స్ గ్రేషియా 10 లక్షల కు పెంచాలి.ప్రభుత్వ జీవో ప్రకారం 50 సంవత్సరాలు పైబడిన, గీత కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలి. పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేసియా డబ్బులు 20 కోట్ల రూపాయలు వెంటనే బాధితులకు అందించాలి.సొసైటీ సభ్యులకు ఈత, మరియు తాటి, వనాల కోసం ఐదు ఎకరాల ఓపెన్ ల్యాండ్ ఇవ్వాలి. అదేవిధంగా వాతావరణంలో మార్పుల వలన కల్లు ఉపాధి కోల్పోయిన, గీతన్నలకు ఉపాధి అవకాశం కల్పించాలి. ఈ సమావేశంలో గౌడ సంఘం సభ్యులు గడ్డం రాజమౌళి గౌడ్, బూర రాజయ్య గౌడ్, సప్పిడి రామ్ నరసయ్య గౌడ్, తాళ్లపల్లి వెంకట స్వామి గౌడ్, తాళ్లపల్లి నరసింహులు గౌడ్, గడ్డం వినయ్ గౌడ్, గడ్డం మహేష్ గౌడ్, మరియ గౌడ సంఘం సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఎన్‌సీఎస్‌టీ ఆదేశాలతో రంగంలోకి ఎస్‌బీ అధికారులు

### దామెరకుంటలో ఫిర్యాదుదారుడు, అధికారుల విచారణ



**కాటారం, ఆగస్టు 5 (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని దామెరకుంట గ్రామానికి చెందిన కేథిరి రాజయ్య దాఖలు చేసిన ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదుపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఎన్‌సీఎస్‌టీ తీవ్రంగా స్పందించింది. కమిషన్ జారీ చేసిన ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక బ్రాంచ్ ఎస్‌బీ అధికారులు రంగంలోకి దిగి దామెరకుంటలో ముమ్మర విచారణ చేపట్టారు.బాధితుడి ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకోవాలంటూ ఎన్‌సీఎస్‌టీ ఇటీవల జిల్లా ఎస్పీతో పాటు, జిల్లా నిషేధం-ఎక్సైజ్ అధికారులకు కీలక లేఖలు పంపింది. ఈ నేపథ్యంలో ఎస్‌బీ అధికారులు నేరుగా దామెరకుంట గ్రామానికి చేరుకుని, ఫిర్యాదుదారుడైన కేథిరి రాజయ్య నుంచి కేసు గురించిన పూర్తి వివరాలను సేకరించారు. అనంతరం, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సంబంధిత అధికారులు, స్థానికుల నుంచి వాంగ్మూలాలను నమోదు చేసుకున్నారు. జాతీయ కమిషన్ కోరిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్ చర్యల నివేదిక కోసమే ఈ అత్యవసర విచారణ జరిపినట్లు తెలుస్తోంది. సేకరించిన వివరాలన్నింటినీ సమగ్ర నివేదిక రూపంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ద్వారా ఎన్‌సీఎస్‌టీకి సమర్పించనున్నట్లు సమాచారం. ఈ విచారణలో స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యను పట్టించుకునేది ఎవరు

**మహా ముత్తారం ఆగస్టు 5 (జనం సాక్షి)** సమస్య పరిష్కారానికి చూపమంటే ఊరిలో రాజకీయం చేస్తున్నారని చెప్పినా పట్టించుకోకుండా ఒక చెవుతో వింటూ ఒక చెవుతో వదిలేస్తున్నారని మౌనంగా ఉంటున్నారని సంబంధిత బాధితురాలు ఆరోపిస్తున్నారు. బుధవారం మండలంలోని వజినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆర్ అండ్ బి రోడ్డుకు గ్రామ శివారులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మాజీ వార్డ్ మెంబర్ జక్కుల లక్ష్మి పొలం నీటిలో మునిగి నష్టం వాటిలిన రోడ్డుపై నుంచి నీరు ప్రవహించిన పట్టించుకునే వారు లేరని ఆరోపిస్తున్నారు. గతంలో నీరు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేదని కింది వైపు కొత్తగా ఇల్లు నిర్మించి లబ్ధిదారుడు ఆ నీరు పోకుండా మట్టి పోసి పూడ్చాడని మట్టితో పూడ్చాడని జక్కుల లక్ష్మి ఆరోపిస్తున్నారు. నిన్న మంగళవారం నీళ్లు కిందికి పంపిస్తామని జెసిపి తెప్పిచ్చి పనిచేసినట్లే చేసి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు చేశారు.వర్షాల వల్ల నా ఇల్లుకు నీళ్లు తగిలి పొలంతో పాటు నా ఇల్లు కూలి ప్రమాదం ఉందని సంబంధిత అధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని వికలాంగురాలైన నన్ను ఎవరు పట్టించుకుంటలేరని కన్నీరు కార్చారు. మండల అభివృద్ధి అధికారి వెంటనే స్పందించి నాకు న్యాయం చేయాలని కోరారు.

# మృతుని కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన ఎమ్మెల్యే



**ఆత్మకూర్, ఆగస్టు 5 (జనంసాక్షి):** ఆత్మకూరు మండల కేంద్రానికి చెం దిన సీనియర్ జర్నలిస్ట్ సముద్రాల విజేందర్ తం డ్రి సము ద్రాల మొగిలి మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రేవూరి ఫోన్ ద్వారా విజేందర్ ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారి దుఃఖంలో తాను భాగస్వామినని పేర్కొంటూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి మొగిలి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుడి మృతికి గల కారణాలను మృతుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జలంధర్ రెడ్డి మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నుండి అన్ని విధాలుగా అండదండగా ఉంటామని, మొగిలి మృతి పట్ల మేము తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పై ఏళ్ల దర్గా రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

- అభివృద్ధి నిరోధకులను ప్రజలు తిరస్కరించాలి: ఎమ్మెల్యే నాయిని.
- విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహార చెక్కు అందజేత.
- రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..



**కాజీపేట ఆగస్టు 5:(జనం సాక్షి)** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 48వ డివిజన్ పరిధిలో గత మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట దర్గా రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం దర్గా ఉత్సవాల సమయంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి . శంకుస్థాపనల అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాజీపేట దర్గా రోడ్ సమస్య దశాబ్దాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. బోడగుట్ట, కడిపికొండ, ఇందిరానగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే వేలాది మంది ప్రజలు ఈ రహదారిపై ఆధారపడుతున్నారని, గతంలో ఈ సమస్యపై అనేక ధర్నాలు, ఆందోళనలు, పోలీసు పికెటింగ్‌లు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. దర్గా పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో సమస్యకు పరిష్కారం లభించడం సంతోషకరమని అన్నారు. నెల రోజుల్లో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆర్ఈసీ రోడ్ నుంచి బయటకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి సుమారు రూ.20 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఆ ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, ఎంపీ డాక్టర్ కావ్యతో పాటు సంబంధిత మంత్రులతో కూడా ఈ అంశంపై చర్చించినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనతో ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాము తీసుకొచ్చిన అభివృద్ధి పనులపై కూడా నిరాధార ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. దర్గా రోడ్, కాజీపేట బస్టాండ్, రైల్వే ఓవర్ బ్రిడ్జి వంటి దశాబ్దాల సమస్యలను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న పనుల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిని కూడా కొందరు కావాలనే అడ్డుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజల సంక్షేమం కంటే రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్న ఇలాంటి అభివృద్ధి నిరోధకులను ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. వరంగల్ నగరం అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, గత రెండున్నర సంవత్సరాల్లో అనేక కీలక సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ముప్పై సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్న ప్రభుత్వం పనితీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకునే శక్తులను ప్రజలు తిరస్కరించి, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ పెరగడం స్థానికంగా బీజేపీ బి.ఆర్. ఎస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పు ద్రోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పోతురవేణ శివకుమార్ కుటుంబానికి అండగా నిలిచేందుకు విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక పరిహార చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాజీపేట దర్గా పీఠాధిపతి,రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుసుర్ పాషా,మాజీ కార్పొరేటర్లు సత్రాజ్ బేగం,అబూబకర్,జక్కుల రవీందర్,డివిజన్ అధ్యక్షులు రవి, నాయకులు అంకుష్,మట్టెడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సమస్యలపై నరేష్ జాదవ్‌కు వినతి



**సిరకొండ ఆగస్టు 05 (జనం సాక్షి) :** సిరికొండ మండలంలోని మైనార్టీ ముస్లిం సమాజానికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మైనార్టీ చైర్మన్ ఎండి రంజాన్ డీసీసీ జిల్లా అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక ముస్లిం ఖబ్రస్తాన్‌కు 300 మీటర్ల ప్రహరీ గోడ నిర్మించాలని, ఉర్దూ ఘర్, షాదీ ఖానా, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు ఉపాధ్యాయులను నియమించాలని, ప్రస్తుతం 7వ తరగతి వరకు మాత్రమే ఉన్న పాఠశాలను 10వ తరగతి వరకు ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డీసీసీ జిల్లా అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ మైనార్టీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండల మైనార్టీ నాయకులు, ముస్లిం సమాజ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులలో ఉండే భయాన్ని తొలగించడానికి స్ఫూర్తి కార్యక్రమం

## చెన్నారావుపేట తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ ఆబిద్ అలీ




**చెన్నారావుపేట, ఆగస్టు5( జనం సాక్షి):** విద్యార్థులలో ఉండే భయాన్ని తొలగించడానికి స్ఫూర్తి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ ఆబిద్ అలీ అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు భరోసా నింపడం కోసం జిల్లా కలెక్టర్ స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ ఆబిద్ అలీ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో భరోసా నింపడమే కాకుండా, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో వాటి నుండి ఎలా స్ఫూర్తి పొందాలో విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రూపులో బాలికల పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం

## పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ అగ్రికల్చర్ అధికారి నరసింగం



**పర్వతగిరి ఆగస్టు 5 :(జనం సాక్షి)** పర్వతగిరి మండలంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన స్ఫూర్తి ప్రోగ్రామనకు స్పెషల్ ఆఫీసర్ గా అగ్రికల్చర్ అధికారి నరసింగం హాజరుకావడం జరిగింది. పాఠశాలలోని వంటగది డైనింగ్ హాల్ స్టోర్ రూమ్ టాయిలెట్స్ గ్రౌండ్ డార్మెటరీస్ క్లాస్ రూమ్స్ అన్ని పరిశీలించడం జరిగింది విద్యార్థులకు స్ఫూర్తి ప్రోగ్రాం గురించి అవగాహన కల్పిస్తూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని విద్యతోనే ఏదైనా సాధించవచ్చు అని సమాజంలో మంచి గౌరవం పొందవచ్చని జీవితంలో మంచిగా స్థిరపడాలని సమాజ సేవలో పాల్గొనాలని సూచించారు అదేవిధంగా విద్యార్థులు చిన్న చిన్న విషయాల పట్ల మానసిక ఒత్తిళ్లకు గురికాకూడదని మంచి వాళ్లతో స్నేహం చేయడం మంచిదని లేకపోతే జరిగే పరిణామాల గురించి ఉదాహరణతో వివరించారు చివరగా విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శైలజ రాణి , వైస్ ప్రిన్సిపల్ శారద ,రేవతి మరియూ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడీలలో తల్లిపాల వారోత్సవాలు




**నడికుడ ఆగస్టు 5 (జనం సాక్షి) :** నడికుడ మండలం కంటత్మకూర్ వరి కోల్ గ్రామాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన పసి గుడ్డుకు తల్లిపాలు గంటలోపు అందించాలని వాటి వలన రోగ నిరోధక శక్తి పెంచుతుందని ఆరు నెలలు కేవలం పసి గుడ్డుకు తల్లిపాలు మాత్రమే అందించాలని ఇతర ద్రవపదార్థాలు ఇవ్వకూడదని తెలిపారు రెండు సంవత్సరాల నుండి నాలుగు సంవత్సరాల వరకు కొనసాగించాలని తెలిపారు ఆర్ బి ఎస్ కే డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ తల్లిపాలు పసిగుడ్డుకు పెట్టడం వలన ఐక్య లెవెల్స్ పెరగడానికి తోడ్పడుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు హెల్త్ అసిస్టెంట్లు ఆశ వర్కర్లు గర్భిణీలు బాలింతలు అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# నూతన పాలక వర్గానికి సన్మానం



**పరకాల, జులై 5 (జనం సాక్షి):** పరకాల మండలంలోని నాగారం చేనేత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం రోజున నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కి చెందిన వైస్ చైర్మన్ మోతె రఘుపతి, కోశాధికారి గాజర్ల రాజేందర్ , కాంబత్తుల సాంబయ్య, సామల మహేందర్ లు డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారికి బిజెపి నాయకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంతి లాల్,పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నర్సయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, దీండిగాల రమేష్ గారు, మీడిదొడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్పి జయంతిలాల్ మాట్లాడుతూ చేనేత సహకార సంఘంలోని కార్మికులకు చేతినిండా పని కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులకు ఇప్పించి సంఘం అభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.అనంతరం చేనేత సహకార సంఘం నూతన డైరెక్టర్ లను ఘనంగా సన్మానించారు.

# సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**టేకుమట్ల ఆగస్టు 05 (జనంసాక్షి) :** సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరాలరని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ బిల్డింగ్ లో ఎంపీడీవో వసంతరామ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా చేయూత పింఛన్లు ప్రతి పేదవాడికి అందే విధంగా కృషి చేయాలని ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలోనే పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్న సర్పంచులు వాటిపై దృష్టి సారించి పై అధికారులకు తెలియజేయాలని అదేవిధంగా గ్రామాలలో రహ మంజూరైన రహదారుల పనులను వెంటనే మొదలుపెట్టాలని రైతులకు గాని పాఠశాలలకు



వెళ్లే విద్యార్థులు కానీ ఇలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు పనులు చేయాలని తెలిపారు గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న దృష్టికి తీసుకురావాలని వాటిని నేను వెంటనే పరిష్కరించి ఆయా శాఖల అధికారులతో మాట్లాడి పనులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని మండలంలో ఏ పాఠశాలలోనైనా గ్రౌండ్ వర్క్ కు కావలసిన మొరమును మెగా కాంట్రాక్టర్ తో మాట్లాడి పోసే విధంగా కృషి చేస్తానని అన్నారు. మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు ఒక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటే ఒకరు ఒకరోజు ఒకరు ఒకరోజు రావడం చాలా బాధాకరమని ఆయా గ్రామాల సర్పంచులు తెలిపారు. అనంతరం ఎంఈఓ ను వివరణ కోరగా ఆయన సమాధానం ఇవ్వలేక దాటవేశారు. అనంతరం ఎమ్మెల్యే సుధాకర్ ను మందలిస్తూ ఇకనుండి అలాంటివి జరగకుండా చూసుకోవాలని అన్నారు ఒకవేళ అలా జరిగినచో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని వారు అన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండి మండలంలోని రైతులకు గ్రామంలోని గృహాలకు నిరంతర కరెంటు ప్రక్రియ ఉండే విధంగా విద్యుత్ సిబ్బంది ప్రజలకు సహకరించాలని ఎక్కడనైనా మిడిల్ కరెంటు స్తంభాలు అవసరం ఉన్న కాడ వెంటనే వాటిని సమకూర్చాలన్నారు.



## ప్రభుత్వ పాఠశాల తనిఖీ

**పర్వతగిరి ఆగస్టు 5 (జనం సాక్షి) :** కల్లెడ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ఉపాధ్యాయులు పిల్లలకి ఏ విధంగా బోధన చేస్తున్నారని పరిశీలించి పాఠశాలలకు ఎంతమంది విద్యార్థులు వస్తున్నారని హాజరు రిజిస్టర్ పరిశీలించడం జరిగింది టీచర్లు చెప్పిన పాటలు పిల్లలకు ఎంతవరకు అర్థమవుతున్నది అని పిల్లలను ప్రత్యక్షంగా వారిచే చదివించడం జరిగింది వారి నైపుణ్యాన్ని మెచ్చుకొని సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పిల్లలకు ఉచితంగా టై, బెల్టు, షూ, అందజేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వార్డ్ మెంబర్ దొమ్మటి రాజు చిరుత విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలురు ఆశ్రమ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 05 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభు త్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు.

సిపిఎం మండల కమిటీ బృందం ఈరోజు గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతోమాట్లాడి పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకుంది. ఈ సందర్భంగా మునిగెల రమేష్ మాట్లాడుతూ మ్యాథ్స్, ఫిజిక్స్, పిఈటి ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థు లు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపా రు. ముఖ్యమైన సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతోందని, ప్రభుత్వం వెంటనే ఖాళీ పోస్టుల ను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మ్యాథ్స్, ఫిజిక్స్, పిఈటి ఉపాధ్యాయులను వెంటనే భర్తీ చేసి, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కత్తుల రాజు, చిలుముల్ల భాస్కర్ తది తరులు పాల్గొన్నారు.

# పాముకాటుకు యువతి మృతి

- **ఇదేనా పరకాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన? : బీజేపీ**



పరకాల,ఆగస్టు 5,(జనం సాక్షి): పరకాల పట్టణంలోని కొత్త మున్సిపాలిటీ పరిధి బుడిగజంగాల కాలనీలో పాము కాటుకు 44 ఏళ్ల మహిళ మృతి చెందడం అత్యంత విషాదకరం. ఈ ఘటనను భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ తీవ్రంగా ఖండించారు.మొన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందుబాటులో లేక గర్భిణి మహిళ అంబులెన్స్‌లో ప్రసవించాల్సి వచ్చింది. నిన్న పాము కాటుకు ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ఘటనలు పరకాలలో వైద్య, పారిశుద్ధ్య వ్యవస్థ ఎంత దారుణంగా ఉందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

కాలనీల్లో చెత్తాచెదారం, పొదలు, మురుగు సమస్యలు నెలకొన్నాయని ప్రజలు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది.

పరకాల ఎమ్మెల్యే ఇప్పటికైనా నిద్రమత్తు వీడి ప్రజల సమస్యలపై దృష్టి సారించాలి. వరుసగా జరుగుతున్న ఈ ఘటనలపై సమగ్ర విచారణకు ఆదేశించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.కోట్లాది రూపాయలతో నిర్మించిన పరకాల నూతన 100 పడకల ఏరియా ఆసుపత్రిని ఇంకా ప్రారంభించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం.వెంటనే ఆసుపత్రిని అన్ని సౌకర్యాలతో ప్రారంభించి, 24 గంటల అత్యవసర వైద్య సేవలు, పాము కాటు బాధితులకు అవసరమైన యాంటీ–స్నేక్ వెనం మందులు, వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది.

అలాగే మృతురాలి కుటుంబానికి తక్షణమే న్యాయమైన ఆర్థిక సహాయం అందించి, కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. పరకాల పట్టణంలోని అన్ని కాలనీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, విషసర్పాల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలి.ప్రజల ప్రాణాలను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రచారాలపై చూపుతున్న శ్రద్ధను ప్రజల ఆరోగ్యం, భద్రతపై కూడా చూపాలని బీజేపీ పరకాల పట్టణ శాఖ హెచ్చరిస్తోందని అన్నారు.

# తల్లిపాలతోనే శిశువు కు సంపూర్ణ ఆరోగ్యం

- **సర్పంచ్ జోగు సంపత్ కుమార్**
- **మీదికొండలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు.**



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 05 ( జనం సాక్షి ) :** తల్లిపాలతోనే శిశువు కు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగిస్తుంది అని సర్పంచ్ జోగు సంపత్ కుమార్ అన్నారు. మండలంలోని మీదికొండ గ్రామపంచా యతీ పరిధిలోని వడ్డే గూడెంలో 3 వ అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జోగు సంపత్ కుమార్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని బిడ్డల తల్లులకు సూచించారు. అంగన్వాడి టీచర్ టి రమ పిల్లల తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డల ఎదుగుదలతో పాటు మానసిక ఎదుగుదల కూడా ఉంటుందని అంతే కాకుండా బిడ్డలు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తల్లిపాల విశిష్టతను గురించి వివరించారు.ముర్రు పాల ప్రాముఖ్యత, గర్భిణీలు, బాలింతలు పాటిం చాల్సిన శుభ్రత, తీసుకోవాల్సిన ఆహారం, చేయా ల్సిన వ్యాయామాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే భోజనంలోని పోషక విలువల గురించి వివరించారు. ఆరు నెల లు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమా న్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఉపసర్పంచ్ అలకుంత శ్రీనివాస్,అంగన్వాడి టీచర్ రమ, ఆశా కార్యకర్త పుష్పలత,ఆయా సంధ్య,తల్లులు తదిత రులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలతో సమన్వయంతో పని చేయాలి

- **మండల తాహసిల్దార్ కోమి**



**వేలేరు ఆగస్టు 5(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేలేరు మండల కేంద్రంలో అధికారుల, సమన్వయ మరియు సమీక్ష సమావేశం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, వేలేరు మండల ప్రత్యేక అధికారి విజయ్ చంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలేరు మండల తహసిల్దార్ కోమి ఎంపీడీవో కిషన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, తాహసిల్దార్ ఎంపీడీవో, సర్పంచులు మాట్లాడుతూ వేలేరు మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్లడానికి సర్పంచులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో వేలేరు మండలంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా సర్పంచులు, అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచులు మండల అధ్యక్షులు యాదగిరి మరియు వివిధ గ్రామాల సర్పంచులు అశోక్ , అనిత , కిరణ్ , శ్రీనివాస్ , రమాదేవి , మానస సాంబయ్య, వివిధ ప్రభుత్వ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన తాసిల్దార్ టి వెంకటస్వామి



**పర్వతగిరి ఆగస్టు 5 (జనం సాక్షి) :** పర్వతగిరి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కు స్పెషల్ ఆఫీసర్ గా మండల రెవెన్యూ అధికారి టి వెంకటస్వామి సందర్శించడం జరిగింది. పాఠశాలలోని వంటగది డైనింగ్ హాల్ స్టోర్ రూమ్ టాయిలెట్స్ గ్రౌండ్ డార్మెటరీస్ క్లాస్ రూమ్స్ అన్ని పరిశీలించడం జరిగింది విద్యార్థులకు స్ఫూర్తి ప్రోగ్రాం గురించి అవగాహన కల్పిస్తూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని విద్యతోనే ఏదైనా సాధించవచ్చు అని సమాజంలో మంచి గౌరవం పొందవచ్చని జీవితంలో మంచిగా స్థిరపడాలని సమాజ సేవలో పాల్గొనాలని సూచించారు అదేవిధంగా విద్యార్థులు చిన్న చిన్న విషయాల పట్ల మానసిక ఒత్తిళ్లకు గురికాకూడదని మంచి వాళ్లతో స్నేహం చేయడం మంచిదని లేకపోతే జరిగే పరిణామాల గురించి ఉదాహరణతో వివరించారు చివరగా విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది.

## తల్లిపాలు తోనే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం

**పర్వతగిరి ఆగస్టు 5 (జనం సాక్షి) :** కల్లెడ గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ తల్లిపాలు శ్రేష్టమైనవి పిల్లలకు ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలే ఇవ్వాలి అంగన్వాడీ సెంటర్లో ఇస్తున్న బాలామృతం, బాలామృతం ప్లస్ వంటి పౌష్టికాహారం పిల్లలకు ప్రభుత్వ అందిస్తుందని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్లు పిల్లలపై తల్లుల పట్ల చూపిస్తున్న శ్రద్ధను చూసి వారిని అభినందించారు ఏఎన్ఎం సంపూర్ణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల పిల్లలు తల్లులు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గురించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఆదొండ మమత ఆశా వర్కర్ శ్రీలత అంగన్వాడి టీచర్ రాణి లలిత తదితరులు పాల్గొన్నారు